# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

శనివారం, డిసెంబర్ 9, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## సీఎం పిలిస్తే వెళ్లకుండా ఎందుకుంటా: సీఎండీ ప్రభాకర్ రావు

**హైదరాబాద్, (వాయిస్‌టుడే ప్రతినిధి):** సెక్రటేరియట్‌లో జరిగిన విద్యుత్ శాఖపై రివ్యూకు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ ప్రభాకర్ రావు అన్నారు. ముఖ్యమంత్రి పిలిస్తే వెళ్లకుండా ఎందుకు ఉంటానని ఆయన ప్రశ్నించారు. విద్యుత్ శాఖ నుంచి కానీ, సీఎంవో నుంచి కానీ తనకు ఎలాంటి ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. తనకి ఆహ్వానం అంది ఉంటే కచ్చితంగా సమావేశానికి హాజరయ్యే వాడినని స్పష్టం చేశారు.

## బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్!

నేడు తెలంగాణభవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ

కేటీఆర్ అధ్యక్షతన ఉదయం 9 గంటలకు సమావేశం

2 లో

# ప్రజాదర్బార్‌కు శ్రీకారం



**బాధలు విన్నారు.. భరోసా ఇచ్చారు.. సీఎం రేవంత్‌రెడ్డి**

**ప్రజాభవన్‌లో పౌరుల నుంచి నేరుగా వినతుల స్వీకరణ**

**మంత్రులు పొంగులేటి, సీతక్కలతో సమస్యలు విన్న సీఎం**

**వెంటనే పరిష్కరించాలని యంత్రాంగానికి ఆదేశం**

**రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన బాధితులు**

### అర్జీలలో భూ వివాదాలు, పింఛన్లవే అధికం

**ఖైరతాబాద్ (వాయిస్‌టుడే ప్రతినిధి):** 'చాలా కాలంగా తిరుగుతున్నా భూ సమస్య పరిష్కారం కాలేదు. ప్రభుత్వం నేరుగా దరఖాస్తు తీసుకోవడంతోనైనా న్యాయం జరుగుతుందన్న ఆశ ఏర్పడింది' అని ఒకరు.. 'విద్యుదాఘాతంతో చేతులు పోయాయి. ఆదుకుంటారనే నమ్మకంతో వచ్చాను' అంటూ మరొకరు.. 'నా భూమిని ఫోర్జరీ సంతకాలతో ఆక్రమించారు. ఆదుకోండి' అంటూ ఇంకొకరు.. ఇలా రాష్ట్రం నలుమూలల నుంచి పలు సమస్యలతో పెద్ద సంఖ్యలో జనం ప్రజాదర్బార్‌కు పోటెత్తారు. బేగంపేటలోని మహాత్మా జ్యోతిరావ్ ఫులె ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం ప్రజాదర్బార్‌కు శ్రీకారం చుట్టారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కలతో కలిసి ఉదయం 10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించారు. దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం ఇచ్చారు. వారి సమస్యలను సీఎం స్వయంగా అడిగి తెలుసుకుని వినతులు స్వీకరించారు. ఇతర అర్జీదారుల సమస్యలనూ విన్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని యంత్రాంగాన్ని ఆదేశించారు. వివిధ జిల్లాల నుంచి బాధితులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ప్రజాభవన్ కిటకిటలాడింది. రెవెన్యూ, గృహనిర్మాణం, విద్యుత్ శాఖతోపాటు ఆర్టీసీ, జీహెచ్ఎంసీలకు చెందిన సమస్యలపై వినతులు భారీ - మిగతా 2వ పేజీలో

## విద్యుత్ సంస్థల అప్పులు రూ.81,516 కోట్లు

2వ పేజీలో



## మంత్రుల శాఖలపై కసరత్తు.. నేడు ప్రకటించే అవకాశం

**దిల్లీలో ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్‌లతో రేవంత్ భేటీ**

**ఎంపీ పదవికి రాజీనామా... స్పీకర్ ఆమోదం**



**దిల్లీ:** రాష్ట్ర మంత్రులకు కేటాయించాల్సిన శాఖలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్, ప్రధాన కార్యదర్శి (సంస్థాగత) కేసీ వేణుగోపాల్‌లతో సుదీర్ఘ భేటీలు - మిగతా 2వ పేజీలో

# బస్సెక్కి వెళ్లొచ్చు ఫ్రీగా..



**నేటి నుంచే మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం**

**మధ్యాహ్నం 2 గంటల నుంచి అమల్లోకి**

**అసెంబ్లీ ప్రాంగణంలో 1.30 గంటలకు**

**ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లో వర్తింపు**

**సిటీలో ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో ఉచితం**

**రాష్ట్రవ్యాప్తంగా 7292 బస్సుల్లో వినియోగం**

**ఏదైనా గుర్తింపు కార్డు చూపించడం తప్పనిసరి**

**మహిళలకు జీరో టికెట్ ఇస్తాం: ఎండీ సజ్జనార్**

**ఆర్టీసీకి రోజుకు 7 కోట్లు తగ్గనున్న ఆదాయం!**

**హైదరాబాద్, డిసెంబరు 8 (వాయిస్‌టుడే ప్రతినిధి):** కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభు త్వం తమ ఆరు గ్యారంటీల్లో ఒకటైన 'మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం' పథకాన్ని శనివారం ప్రారంభించనుంది. కాం గ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం మధ్యాహ్నం 1.30 గంటలకు అసెంబ్లీ ప్రాంగణంలో రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించ నున్నారు. మొదటగా మహిళా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రవాణా శాఖ ముఖ్యకార్యదర్శి వాణీప్రసాద్‌తో పాటు మహిళా అధికారులు, ఉద్యోగులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్నం 2 గంటల నుంచి ఈ పథకం అమల్లోకి రానుంది. పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం - మిగతా 2వ పేజీలో

## ఆరోగ్యశ్రీ కవరేజీ రూ. 10 లక్షలు

**నేటి నుంచి రాష్ట్రంలో అమలుకు ప్రభుత్వం నిర్ణయం**

**హైదరాబాద్, డిసెంబరు 8 (వాయిస్‌టుడే ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినవిధంగానే ఆరోగ్యశ్రీ కవరేజీని రూ. 5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శనివారం నుంచే రాష్ట్రవ్యాప్తంగా అన్ని నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో పెరిగిన కవరేజీ అందుబాటులోకి రానుంది. వాస్తవానికి గతంలో ఆరోగ్యశ్రీ కింద రూ.2 లక్షల వరకు మాత్రమే కవరేజీ ఉండేది. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆయుష్మాన్ భారత్ పథకం కూడా ఆరోగ్యశ్రీతో కలిపి చేస్తుండటంతో కవరేజీని రూ.5లక్షలకు పెంచారు. ఇక నుంచి ఏడాదికి ఈ పథకాల కింద ఒక్కో కుటుం బానికి రూ.10 లక్షల వరకు కవరేజీ ఉంటుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం ఏటా ఇప్పటివరకు రూ. 800 కోట్ల వరకు ఖర్చు చేస్తుండగా, ఇకనుంచి అది రెట్టింపు అవుతుందని అంచనా వేస్తున్నారు. అయితే దీనిపై ఇంకా స్పష్టత రాలేదు.

**77.19 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులు**

రాష్ట్రంలో 293 ప్రైవేట్ ఆస్పత్రులు, 198 ప్రభుత్వ పెద్దాస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం 809 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పీహెచ్‌సీ)లోనూ ఆరోగ్యశ్రీ కింద సేవలు అందుబాటులోకి - మిగతా 2వ పేజీలో

# ప్రొటెం స్పీకర్‌గా అక్బర్

- నేటి నుంచి అసెంబ్లీ.. కొలువుదీరనున్న మూడో శాసనసభ
- ఎమ్మెల్యేలతో ప్రమాణం చేయించనున్న అక్బరుద్దీన్ ఒవైసీ
- గవర్నర్ తమిళిసై ఉత్తర్వులు..
- కేసీఆర్ ప్రమాణ స్వీకారం లేనట్లే!
- సాయంత్రం బీఏసీ సమావేశం..
- స్పీకర్ ఎన్నికపై నిర్ణయం



**హైదరాబాద్, డిసెంబరు 8 (వాయిస్‌టుడే ప్రతినిధి):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత తొలిసారి శాసనసభ సమావేశం కాబోతోంది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం కోసం నిర్వహించనున్న ఈ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం వరకు కొనసాగనుంది. ఈ మేరకు గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేరిట శాసనసభ కార్యదర్శి వి.నర్సింహాచార్యులు ఉత్తర్వులు జారీ చేశారు. నవంబరు 30న జరిగిన ఎన్నికల్లో నూతనంగా ఎన్నికైన 119 మంది ఎమ్మెల్యేలతో శాసనసభలో ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయిస్తారు. ఇందుకోసం ఎంఐఎం సీనియర్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీని ప్రొటెం స్పీకర్‌గా గవర్నర్ నియమించారు. ప్రస్తుతం శాసనసభకు స్పీకర్ - మిగతా 2వ పేజీలో

## అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే.. మేం ప్రమాణం చేయం

**సమావేశాలను బహిష్కరిస్తున్నాంబీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్**

**హైదరాబాద్, డిసెంబరు 8 (వాయిస్‌టుడే ప్రతినిధి):** అక్బరుద్దీన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే తాను ప్రమాణ స్వీకారం చేయబోనని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రకటించారు. ఖాసిం రజ్వీ వారసుడు.. హిందువులకు వ్యతిరేకంగా మాట్లాడే వ్యక్తి ముందు తానే కాదు.. ఒక్క బీజేపీ ఎమ్మెల్యే కూడా ప్రమాణం చేయబోరని తేల్చిచెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తున్నామని రాజాసింగ్ ప్రకటించారు. అక్బరుద్దీన్‌ను ప్రొటెం స్పీకర్‌గా నియమించడాన్ని తాను వ్యతిరేకిస్తున్నానని చెప్పారు. 2018లో కూడా ఎంఐఎం ఎమ్మెల్యే ముంతాజ్‌ఖాన్ ప్రొటెం స్పీకర్‌గా ఉంటే తాను ప్రమాణం చేయలేదని గుర్తుచేశారు. బీఆర్ఎస్‌లాగా కాంగ్రెస్ కూడా ఎంఐఎంకు భయపడుతోందని రాజాసింగ్ విమర్శించారు.

## అసెంబ్లీలో నేడు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

**హైదరాబాద్:** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు శనివారం శాసనసభలో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఎంఐఎంకు చెందిన చాంద్రాయణగుట్ట ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ ప్రొటెం స్పీకర్‌గా వారితో ప్రమాణం చేయిస్తారు. అంతకుముందు రాజ్‌భవన్‌లో ఉదయం 8.30 గంటలకు గవర్నర్ తమిళిసై అక్బరుద్దీన్‌తో ప్రమాణం చేయిస్తారు. సాధారణంగా సీనియర్ సభ్యులకు ప్రొటెం స్పీకర్ బాధ్యతలు అప్పగిస్తుంటారు. ఇందులో భాగంగా ఆ బాధ్యతలు నిర్వహించాలని అక్బరుద్దీన్‌ను కోరగా అందుకాయన అంగీకరించారు.

**తొలుత సీఎం, తర్వాత ఉప ముఖ్యమంత్రి:** శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావేశాలు ప్రారంభం అవుతాయి. ముందుగా - మిగతా 2వ పేజీలో

# కేసీఆర్‌కు తుంటి మార్పిడి



**ఇంటివద్ద జారిపడడంతో బలమైన గాయం**

**6 నుంచి 8 వారాల విశ్రాంతి అవసరమన్న వైద్యులు**

**త్వరగా కోలుకోవాలని ప్రధాని ఆకాంక్ష**

**కేసీఆర్ ఆరోగ్యంపై సీఎం వాకబు**

**సోమాజిగూడ: డిసెంబరు 8 (వాయిస్‌టుడే ప్రతినిధి):** మాజీ ముఖ్యమంత్రి, భారాస అధినేత కేసీఆర్ ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో గురు వారం రాత్రి జారిపడటంతో ఎడమ తుంటి భాగంలో తీవ్ర గాయమైంది. దీంతో ఆయనను తెల్లవారుజామున సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించారు. పరీక్షలు చేసిన వైద్యులు తుంటి మార్పిడి శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. అనంతరం శుక్రవారం సాయంత్రం విజయవంతంగా ఆపరేషన్ పూర్తి చేశారు. సీనియర్ వైద్యుల బృందం ప్రత్యేక పర్యవేక్షణలో దాదాపు నాలుగు గంటలకు పైగా ఈ సర్జరీ జరిగింది. ప్రధాని మోదీ సహా పలు రాజకీయ పక్షాల నాయకులు.. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కూడా స్పందించారు. రాష్ట్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రిజ్వీని యశోద ఆసుపత్రికి పంపి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని వాకబు చేశారు. ఆయనకు మెరుగైన సేవలు అందించాలని వైద్యులకు సీఎం సూచించారు.

**కోలుకునేందుకు 6-8 వారాలు**

కేసీఆర్ గురువారం రాత్రి 12 గంటల సమయంలో బాత్రూంలో జారిపడడంతో గాయమైంది. కుటుంబ సభ్యులు తెల్లవారుజామున 2.30 గంటల సమయంలో ఆసుపత్రికి - మిగతా 2వ పేజీలో

# ప్రొటెం స్పీకర్‌గా అక్బర్

(మొదటి పేజీ తరువాయి)

లేనందున.. ఆ విధులను నిర్వర్తించడానికి ప్రొటెం స్పీకర్‌ను నియమిస్తున్నట్లు గవర్నర్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి స్పీకర్ ఎన్నిక జరిగే వరకు శాసనసభ కొనసాగడానికి వీలుగా ప్రతిపక్ష ఎమ్మెల్యేల్లో సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా నియమించడం ఆనవాయితీ. దాని ప్రకారం ఇటీవలి ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించి, ప్రతిపక్ష హోదా పొందబోతున్న బీఆర్ఎసలోని సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేసీఆర్ ఈ నియామకానికి అర్హుడు. కానీ, ఆయన తుంటి ఎముక ఫ్రాక్చర్ అయి ఆస్పత్రిపాలు కావడంతో ప్రొటెం స్పీకర్‌గా నియమించలేదని తెలుస్తోంది.

**రెండో శాసనసభ రద్దు:** రాష్ట్ర రెండో శాసనసభ రద్దయింది. 2018 డిసెంబరులో ఏర్పాటైన రెండో శాసనసభను రద్దు చేస్తున్నట్లు గవర్నర్ తమిళిసై ప్రకటించారు. ఈ మేరకు రాజ్‌భవన్ కార్యాలయం శుక్రవారం గెజిట్ విడుదల చేసింది. మంత్రివర్గ సలహా మేరకు శాసనసభను రద్దు చేస్తున్నట్లు ఆ గెజిట్‌లో పేర్కొన్నారు.

# కేసీఆర్‌కు తుంటి మార్పిడి

(మొదటి పేజీ తరువాయి)

తరలించారు. ఆ సమయంలో ఆయనతోపాటు భార్య శోభ, కుమార్తె కవిత, కుమారుడు కేటీఆర్, మనవడు హిమాన్షు, ఎంపీ సంతోష్, మాజీ మంత్రి హరీశ్‌రావు ఇతర కుటుంబసభ్యులు ఉన్నారు. ఆసుపత్రికి తీసుకురాగానే అత్యవసర విభాగానికి తరలించిన వైద్యులు సీటీస్కాన్ చేశారు. ఎడమ తుంటి భాగంలో ఎముక విరిగినట్లు (ఇంట్రా క్యాప్సులర్ నెక్ ఆఫ్ ఫీమర్ ఫ్రాక్చర్) గుర్తించారు. వివిధ పరీక్షల అనంతరం పూర్తిస్థాయిలో చర్చించిన వైద్య బృందం తుంటి మార్పిడి ఆపరేషన్ చేయాలని నిర్ధారించారు. ఇదే విషయాన్ని యశోద ఆసుపత్రి శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో ప్రకటించింది. శస్త్రచికిత్స అనంతరం కోలుకునేందుకు 6–8 వారాల సమయం పడుతుందని, అంతవరకు విశ్రాంతి అవసరమని వైద్యులు పేర్కొన్నారు.

# బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా కేసీఆర్!

**హైదరాబాద్:** బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేతగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు శనివారం ఉదయం 9 గంటలకు బీఆర్ఎస్ తరపున శాసనసభకు ఎన్నికైన 38 మంది ఎమ్మెల్యేలు తెలంగాణభవన్‌లో భేటీ అవుతున్నారు. తుంటి ఎముక చికిత్స కోసం ఆస్పత్రిలో చేరిన కేసీఆర్ ఈ భేటీకి హాజరయ్యే అవకాశం లేదు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ ఎమ్మెల్యేల భేటీకి అధ్యక్షత వహిస్తారు. కేసీఆర్‌ను శాసనసభా పక్ష నేతగా ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు వీలుగా ఈ భేటీలో ప్రవేశపెట్టే తీర్మానాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆమోదిస్తారు. శాసనసభాపక్ష నేత ఎన్నిక అనంతరం పార్టీ ఎమ్మెల్యేలతో కేటీఆర్ అల్పాహారం చేస్తారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ప్రత్యేక వాహనంలో అసెంబ్లీ ప్రాంగణం ఎదుట ఉన్న గన్‌పార్క్‌కు చేరుకొని తెలంగాణ అమరుల స్తూపానికి నివాళి అర్పిస్తారు. ఉదయం 11 గంటలకు ప్రొటెం స్పీకర్ అధ్యక్షతన ప్రారంభమయ్యే తెలంగాణ మూడో శాసనసభ తొలి విడత సమావేశాలకు బీఆర్ఎస్ సభ్యులు హాజరవుతారు. ప్రొటెం స్పీకర్ సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా ఎమ్మెల్యేలుగా బీఆర్ఎస్ తరపున ఎన్నికైన నేతలు ప్రమాణ స్వీకారం చేస్తారు.

**విపక్ష నేతగా ఉండేందుకు కేసీఆర్ మొగ్గు:** శాసనసభలో 119 మంది సభ్యులకుగాను బీఆర్ఎస్ తర పున 39 మంది ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. అసెంబ్లీలో బలమైన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ అవతరించిన నేపథ్యంలో పార్టీ శాసనసభాపక్ష నేతకు కేబినెట్ హోదా దక్కుతుంది. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో విపక్ష నేతగా ఉండేందుకు మొగ్గు చూపినట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అయితే కేటీఆర్ లేదా హరీశ్‌రావు బీఆర్ఎస్ శాసనసభా పక్షనేతగా వ్యవహరిస్తారనే ప్రచారం జరిగింది. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్, శాసనసభా పక్ష నేతగా హరీశ్‌రావుకు చెరో పదవి అప్పగిస్తారని బీఆర్ఎస్‌లో చర్చ కూడా జరిగింది. తాము నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తామని ప్రకటించిన బీఆర్ఎస్ తరపున కేసీఆర్ శాసనసభా పక్ష నేతగా వ్యవహరిస్తే అటు పార్టీకి, ఇటు ప్రజలకు మేలు జరుగుతుందనే భావన వ్యక్తమైనట్టు సమాచారం.

# మంత్రుల శాఖలపై కసరత్తు.. నేడు ప్రకటించే అవకాశం

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు మాణిక్‌రావు ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి శుక్రవారం సాయంత్రం ఢిల్లీ చేరుకున్నారు. తొలుత రేవంత్, పొంగులేటి.. ముఖ్యమంత్రి నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి సీఎం ఒక్కరే పార్లమెంట్‌కు వెళ్లారు. 2019లో దేశంలో అతిపెద్ద నియోజకవర్గమైన మల్కాజిగిరి నుంచి ఆయన ఎంపీగా గెలుపొందారు. తాజా శాసనసభ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలవడంతో పాటు గురువారం సీఎంగా బాధ్యతలు చేపట్టారు. దాంతో ఆయన శుక్రవారం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాను కలిసి ఎంపీ పదవికి రాజీనామా లేఖను సమర్పించారు. ఆ రాజీనామాను స్పీకర్ ఆమోదించారు. పలువురు ఎంపీలు రేవంత్‌కు పార్లమెంట్‌లో వీడ్కోలు పలికారు. తర్వాత పార్లమెంట్ నుంచి ముఖ్యమంత్రి తన నివాసానికి చేరుకున్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్ వచ్చి సీఎంను కలిశారు. తెలంగాణ భవన్‌లో పరిస్థితులు, క్వార్టర్ల స్థితిగతులు తదితర విషయాలపై రేవంత్ ఆరా తీశారు. రాత్రి 8.40 గంటల సమయంలో కేసీ వేణుగోపాల్ నివాసానికి చేరుకున్నారు. కొద్దిసేపటికి మాణిక్‌రావు ఠాక్రే, రోహిత్ చౌదరి.. కేసీ ఇంటికి వచ్చారు. రాత్రి 10.30 గంటల వరకు వారు మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చించారు. కీలక శాఖల్లో ఎవరికి ఏం కేటాయించాలనే దానిపై తీవ్రమైన కసరత్తు చేశారు. శాఖలు, ప్రొటోకాల్ విషయంలోనూ ఎవరికీ ఇబ్బంది కలగకుండా చూడడమనే అంశంపై ఎక్కువగా దృష్టిసారించినట్లు తెలిసింది. మరో ఆరుగురికి మంత్రి పదవులు కేటాయిం చాల్సి ఉండడంతో ఆ అంశంపైనా చర్చ కొనసాగినట్లు సమాచారం. భేటీ పూర్తయిన తర్వాత ముఖ్యమంత్రి, కేసీ, మాణిక్‌రావు ఠాక్రే.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి చేరుకున్నారు. శాఖల కేటాయింపుపై చర్చించిన అంశాలను ఆయనకు వివరించారు. శాఖలకు సంబంధించి ఖర్గే కొన్ని మార్పులు చేర్పులను సూచించినట్లు తెలిసింది. కాసేపటికి రాహుల్ కూడా అక్కడకు చేరుకున్నారు. రాత్రి పొద్దుపోయేవరకు భేటీ కొనసాగింది. శాఖల కేటాయింపుపై ఏకాభిప్రాయం కుదరడంతో శనివారం అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. శుక్రవారం రాత్రి సీఎం రేవంత్, మంత్రి పొంగులేటి హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు.

## మీకు ఎప్పటికీ రుణపడి ఉంటా

### మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు సీఎం రేవంత్‌రెడ్డి లేఖ

మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ ప్రజలకు శుక్రవారం ఆయన బహిరంగ లేఖ రాశారు. 'నాడు మీరు పోసిన ఊపిరి.. నా చివరిశ్వాస వరకు తెలంగాణ ఉజ్వల భవిత కోసం తపిస్తూనే ఉంటుంది' అని పేర్కొన్నారు. "అప్రతిహత అధికారాన్నే అస్త్రంగా చేసుకుని అణచివేతనే మార్గంగా ఎంచుకుని ప్రజలపక్షాన ప్రశ్నించే గొంతుకే లేకుండా చేయాలని పాలకులు కక్ష కట్టినప్పుడు తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మల్కాజిగిరి నన్ను గుండెల్లో పెట్టుకుంది. ప్రశ్నించే గొంతుకకు ప్రాణంపోసిన గడ్డ మల్కాజిగిరి. రాజ్యం ఆదేశాలతో కొడంగల్‌లో పోలీసు లాఠీలు నా ఇంటిపై పడి, నన్ను నిర్బంధించి నడిరాత్రి ప్రజాస్వామ్యాన్ని నిర్దాక్షిణ్యంగా హత్యచేసిన సందర్భాన్ని చూసి మల్కాజిగిరి చలించింది.







# ప్రజాదర్బార్‌కు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

సంఖ్యలో వచ్చినట్టు, వాటిలో భూ సమస్యలు పెద్ద సంఖ్యలో ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. మధ్యాహ్నం 3.30 గంటల వరకు ప్రజాదర్బార్ కొనసాగింది. ముఖ్యమంత్రి కొంత సమయం తర్వాత అత్యవసర సమావేశం కోసం సచివాలయానికి వెళ్లడంతో మంత్రి సీతక్క దర్బార్‌ను కొనసాగించారు. దివ్యాంగులు, మహిళలు, వృద్ధుల సమస్యలను ఓపికగా విన్నారు. సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, డీజీపీ రవిగుప్తా, జల మండలి ఎండీ దానకిశోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ తదితరులు కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.

### బాధితులకు బాసటగా అధికారులు

వివిధ జిల్లాల నుంచి సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన బాధితులకు అధికారులు బాసటగా నిలిచారు. వారు చెప్పే అంశాలను ఆలకించడంతోపాటు వారి వద్ద ఉన్న సంబంధిత ఆధారాలను పరిశీలించి స్వయంగా అర్జీలూ రాసిచ్చారు. చదువుకోని వారు, కాగితాలు, పెన్నులు తీసుకురాని వారికి ప్రభుత్వ సిబ్బంది సహాయం చేశారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు మొత్తం 15 సహాయ కేంద్రాలు(హెల్ప్ డెస్కులు) ఏర్పాటు చేశారు. ప్రతి అర్జీని ఆన్‌లైన్‌లో నమోదుచేసి ప్రత్యేకంగా నంబరు కేటాయించారు. రసీదు ఇవ్వడంతోపాటు సంబంధిత వ్యక్తి ఫోన్‌కు సంక్షిప్త సందేశం పంపారు. దర్బార్ లోపల 320 కుర్చీలు ఏర్పాటు చేశారు. దరఖాస్తులు ఇచ్చేందుకు వచ్చి వరుసల్లో నిలబడిన వారికి తాగునీరు, దివ్యాంగులకు చక్రాల కుర్చీలు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించారు. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో అవసరమైన వారికి వైద్య సేవలు అందించారు.

### ధరణిలో నమోదు చేయలేదు.. రైతుబంధు రావడం లేదు

గ్రామంలో నాకు మూడెకరాల భూమి ఉంది. ధరణి పోర్టల్లో నమోదు చేయలేదు. దీంతో రైతు బంధు, బీమా అందడం లేదు. 70 ఏళ్ల వయసులో మండలం నుంచి జిల్లా కేంద్రం వరకు అనేక మంది అధికారుల చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. సీఎం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నారని తెలిసి వచ్చా. ముఖ్యమంత్రి నా సమస్య విని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుంచి సానుకూల సమాధానం రావడంతో ఆనందంగా ఉంది. **బాలమ్మ, కాశీంనగర్, వనపర్తి**

### సమస్యను సీఎం విన్నారు..

2012లో పొలంలో పనిచేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యా. రెండు చేతులు, కాలు కోల్పోయా. నా కుటుంబం అప్పులు చేసి నన్ను బతికించుకుంది. అప్పట్నుంచి తినడం సహా అన్ని అవసరాలు ఇతరుల సాయంతో తీర్చుకుంటూ వస్తున్నా. నేను నిరుపేదను. కృత్రిమ చేతులు ఏర్పాటు చేసుకునే స్థోమత లేదు. సీఎం రేవంత్‌రెడ్డి నా సమస్యను విన్నారు.

**సీహెచ్.నారాయణరెడ్డి, కోయిలకొండ, మహబూబ్‌నగర్**

### ఫోర్జరీతో నా భూమిని కాజేశారు

తాతల కాలం నుంచి వారసత్వంగా వస్తున్న నాలుగున్నర ఎకరాల పట్టా భూమి ఉంది. రైతు బంధు కూడా వస్తోంది. స్థానిక భారాస నాయకులు ఫోర్జరీ సంతకాలతో అందులో 1.20 ఎకరాల విస్తీర్ణాన్ని 2019లో బల్లెద్దుల మషన్న పేరు మీదికి మార్చారు. స్థానిక తహసీల్దారు నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వరకు మొర పెట్టుకున్నా న్యాయం జరగలేదు. స.హ.చట్టం కింద నా భూమి వివరాలు సేకరించి ఫోర్జరీపై ప్రశ్నిస్తే ఎకరం మాత్రం నా పేరుపైకి మార్చారు. ఫోర్జరీకి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడంతోపాటు మిగిలిన 20 గుంటల భూమిని నా పేరుతో నమోదు చేయాలని సీఎంకు విన్నవించా. – **జాగల మషన్న, దేవుని తిర్మలాపూర్ నాగర్‌కర్నూల్ జిల్లా**

# విద్యుత్ సంస్థల అప్పులు రూ.81,516 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 4 విద్యుత్ సంస్థల అప్పులు, నష్టాలపై ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన అంతర్గత సమీక్షలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.

### రెండు డిస్కంల నష్టాలు రూ.50,275 కోట్లు

### సీఎంకు ప్రజంటేషన్ ఇచ్చిన విద్యుత్‌శాఖ

రాష్ట్రంలోని 4 విద్యుత్ సంస్థల అప్పులు, నష్టాలపై ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి జరిపిన అంతర్గత సమీక్షలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సంబంధిత వర్గాల సమాచారం ప్రకారం... రాష్ట్రంలోని రెండు విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు, విద్యుత్ సరఫరా సంస్థ (ట్రాన్స్‌కో), విద్యుదుత్పత్తి సంస్థ (జెన్‌కో)తో కలిపి మొత్తం 4 సంస్థలకున్న అప్పులు తెలంగాణ ఏర్పడిన 2014–15 నాటికి రూ.22,423 కోట్లుంటే ఇప్పుడు రూ.81,516 కోట్లకు చేరాయి. వీటిలో విద్యుత్ కొనుగోలు చేసినందుకు బిల్లుల చెల్లింపుల కోసం డిస్కంలు తీసుకున్న స్వల్పకాలిక రుణాలే రూ.30,406 కోట్లున్నాయి. ఈ స్వల్పకాలిక రుణాల వల్ల నెలకు వడ్డీల రూపేణా రూ.1000 కోట్ల అదనపు భారం పడుతోంది. ప్రస్తుత డిసెంబరు నుంచి వచ్చే 2024 మే నెలాఖరుకు రాబోయే ఆరు నెలల్లో కరెంటు బిల్లులు వసూలు, ప్రభుత్వం నెలనెలా ఇచ్చే రాయితీతో కలిపి మొత్తం ఆదాయం రూ.22,781 కోట్లు ఉంటుంది. కానీ ఇదే ఆరు నెలల్లో ఖర్చులు రూ.33,839 కోట్ల వరకు ఉంటాయని డిస్కంల అంచనా. ఆదాయ, వ్యయాల మధ్య లోటు రూ.11,058 కోట్లు ఉంటుందని తేలింది. ఇప్పటికే రెండు డిస్కంల నష్టాలు రూ.50,275 కోట్లకు చేరాయి.

### వ్యవసాయ విద్యుత్ వినియోగం లెక్కలే లేవు

వ్యవసాయానికి పూర్తి ఉచితంగా కరెంటు సరఫరా చేస్తున్నా.. వాస్తవంగా ఎన్ని యూనిట్లు వాడుతున్నారనే లెక్కలేమీ లేవని

**విద్యుత్ సంస్థలకున్న అప్పుల వివరాలు (రూ.కోట్లలో)**

| సంస్థ | 2014–15 | ప్రస్తుతం |
|---|---|---|
| జెన్‌కో | 7,662 | 31,923 |
| దక్షిణ డిస్కం | 8,213 | 24,041 |
| ఉత్తర డిస్కం | 4,137 | 15,416 |
| ట్రాన్స్‌కో | 2,411 | 10,136 |

విద్యుత్ సంస్థలు ప్రభుత్వానికి తెలిపాయి. రాష్ట్రంలో మొత్తం 27.99 లక్షల వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లున్నాయి. రాష్ట్రం మొత్తం వినియోగంలో 40 శాతం వ్యవసాయానికి ఉండవచ్చనే అంచనా వేసి ప్రభుత్వం రాయితీ సొమ్ము ఇస్తోంది. రాష్ట్రంలో మొత్తం 1.82 కోట్ల కరెంటు కనెక్షన్లు ఉన్నాయి. తలసరి వార్షిక వినియోగం 2,349 యూనిట్లు.

### నిరంతర సరఫరా చేయాలి

అన్ని వర్గాల వారికి నిరంతరం (24 గంటలూ) కరెంటు సరఫరా చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి డిస్కంలను ఆదేశించారు. ఎక్కడా రాజీ పడవద్దని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీ హామీల అమల్లో భాగంగా ప్రతి ఇంటికీ నెలకు 200 యూనిట్ల వరకు కరెంటు ఉచితంగా సరఫరా చేయాల్సి ఉందని, దీనికి ఎంత వ్యయమవుతుందో శాస్త్రీయంగా అంచనాలు తయారు చేయాలని ఆయన ఆదేశించారు. అందరికీ 200 యూనిట్లు ఇస్తే ఏడాదికి దాదాపు రూ.4 వేల కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు చెల్లించాల్సి ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇటీవల రాజీనామా చేసిన ఉత్తర డిస్కం సీఎండీ గోపాలరావు, దక్షిణ డిస్కం సీఎండీ రఘుమారెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ఆరోగ్యశ్రీ కవరేజీ రూ. 10 లక్షలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చింది. మొత్తంగా రాష్ట్రంలో 1,310 ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 77.19 లక్షల మందికి ఆరోగ్యశ్రీ కార్డులున్నాయి. ఉద్యోగులు, జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని కూడా ఆరోగ్యశ్రీ ట్రస్టు ద్వారా అమలు చేస్తున్నారు. రాష్ట్రంలోని లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులు, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు ఈజేహెచ్ఎస్ కిందకు వస్తారు. లబ్ధిదారుల్లో ఎవరికైనా ఏదైనా జబ్బు వస్తే నగదు రహిత వైద్యం పొందడానికి అవకాశం ఉంటుంది. అయితే బకాయిలు పేరుకుపోవడంతో పాటు ఆరోగ్యశ్రీ కింద ఆస్పత్రులకు ఇచ్చే ప్యాకేజీ సొమ్ము సరిపోవడం లేదని యాజమాన్యాలు చెబుతున్నాయి. 2013 ప్యాకేజీ ప్రకారమే ఆస్పత్రులకు సొమ్ము అందుతుంది. దీనిని సవరించాలని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు కోరుతున్నాయి. అది పెంచకపోతే కవరేజీ రెట్టింపు చేసినా, తమకు ఎలాంటి ప్రయోజనం ఉండదని అంటున్నారు. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ కింద 1,376 శస్త్రచికిత్సలు, 289 వైద్య సేవలున్నాయి. ఆయుష్మాన్ భారత్ కింద 1,949 వ్యాధులకు వైద్యం అందుతుంది. ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్‌లో ఈ రెండింటిలో ఉన్న వ్యాధులను కలిపి అమలు చేస్తున్నారు. అయితే ఆయుష్మాన్ భారత్ పథకం కింద కేంద్రం 2022లో ప్యాకేజీలను సవరించింది. కానీ రాష్ట్రంలో అది జరగకపోవడంతో పథకం సక్రమంగా అమలు కావడం లేదు. కాగా, మరికొన్ని కొత్త వ్యాధులను కూడా ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకురావాలని ఆరోగ్యశ్రీ ట్రస్టు నిర్ణయించింది. 611 కొత్త వ్యాధులను తీసుకురావాలని ప్రతిపాదించగా, వాటిల్లో 539 కొత్త వాటిని ఖరారు చేశారు.

# బస్సెక్కి వెళ్లొచ్చు ఫ్రీగా

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి అనుమతిస్తారు. హైదరాబాద్ సిటీలో.. ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెసలలోనూ ఉచిత ప్రయాణం పథకం వర్తిస్తుంది. మహిళలు, బాలికలు, విద్యార్థినులు, ట్రాన్స్‌జెండర్‌లు ఈ పథకాన్ని వినియోగించుకునేందుకు అర్హులని టీఎసఆర్టీసీ అధికారులు తెలిపారు. దీంతో కాలేజీలకు వెళ్లే విద్యార్థినులకు ఇకపై బస్‌పాసలతో అవసరం లేకుండా పోయింది. డీలక్స్, సూపర్ లగ్జరీ, గరుడ ఏసీ బస్సుల్లో మాత్రం ఉచిత ప్రయాణానికి అవకాశం లేదని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ముందస్తు రిజర్వేషన్, ఇతర కారణాల వల్ల ఈ బస్సుల్లో వర్తింపజేయడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 7292 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం పథకాన్ని వర్తింపజేస్తారు. ఈ పథకం అమలు చేయడం ద్వారా ఆర్టీసీపై అదనంగా రూ.3 వేల కోట్ల వరకు ఆర్థిక భారం పడుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకోవాలంటే ప్రయాణ సమయంలో మహిళలు స్థానికత ధ్రువీకరణ కోసం ఆధార్ లేదా ఏదైనా ఇతర గుర్తింపు కార్డును కండక్టర్‌కు చూపించాల్సి ఉంటుంది. అయితే కొన్ని రోజుల వరకు మాత్రం ఎలాంటి కార్డు చూపించకపోయినా ఉచిత ప్రయాణ అవకాశం కల్పించనున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉచిత ప్రయాణానికి ఎలాంటి పరిమితులు, నిబంధనలు లేవని చెప్పారు. ఈ పథకంపై ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ అధికారులతో సమీక్షించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. కిలోమీటర్ల ప్రయాణ పరిధి, రోజుకు నిర్దిష్టమైన ట్రిప్పులు వంటి పరిమితులేవీ లేవన్నారు. టిమ్స్‌లో రిక్యాలిబరేషన్ పూర్తి చేసిన తర్వాత మహిళా ప్రయాణికులకు జీరో టికెట్ జారీ చేస్తామన్నారు. జీరో టిక్కెట్ల ఆధారంగా ఆర్టీసీకి ప్రయాణ చార్జీలను ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ చేస్తుందని అధికారులు తెలిపారు. ఆ తర్వాత మహాలక్ష్మి స్మార్ట్ కార్డులు జారీ చేస్తామని, ఆ కార్డులపై ఉచిత ప్రయాణం అవకాశం లభిస్తుందని వెల్లడించారు. కాగా, పొరుగు రాష్ట్రాలకు వెళ్లే (అంతర్రాష్ట్ర సర్వీసుల) బస్సుల్లో మహిళా ప్రయాణికులకు తెలంగాణ సరిహద్దుల వరకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు రోజుకు రూ.7 కోట్ల ఆదాయానికి పరిమితం.. మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు చేయడం ద్వారా ఆర్టీసీకి ఆదాయం సగానికి సగం తగ్గిపోనుంది. రోజూ సుమారు 35 లక్షల నుంచి 40 లక్షలకు పైగా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరుస్తున్న ఆర్టీసీకి చార్జీల రూపంలో ప్రస్తుతం రోజుకు సుమారు రూ.14 కోట్ల వరకు ఆదాయం సమకూరుతోంది. శనివారం నుంచి ఈ ఆదాయం రూ.7 కోట్లకు తగ్గిపోయే అవకాశం ఉంటుందని అధికారులు భావిస్తున్నారు. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లోనే సాధారణ, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులు, రైతులు, ఉద్యోగులు, కూలీలు ప్రయాణిస్తుంటారు. నెలవారీగా రాయితీ బస్‌పాసల నూ వినియోగిస్తున్నారు. వీరిలో 50 శాతానికి పైగా మహిళ లున్నారు. ఇక నుంచి మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం లభించనుండడంతో రాయితీ పాస్‌లు కొనుగోలు చేసే అవ కాశం ఉండదు. దీంతో బస్‌పాసల రూపంలో వచ్చే ఆదాయం పై కూడా ప్రభావం పడుతుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు. మహిళా ప్రయాణికుల వాస్తవ చార్జీలను లెక్కగట్టి ఆర్టీసీ అందించే వివరాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చనుంది.

# అసెంబ్లీలో నేడు ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తర్వాత ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఆ తర్వాత వరుసగా మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రమాణం చేస్తారు. అనంతరం సభ వాయిదా పడుతుంది. తిరిగి అసెంబ్లీ సమావేశాలు 13 లేదా 14 నుంచి ప్రారంభమయ్యే అవకాశాలున్నాయి. పునఃప్రారంభమైన తొలిరోజున శాసన సభాపతిని ఎన్నుకుంటారు. ఆ మరుసటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ తమిళిసై ప్రసంగిస్తారు. తర్వాతి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టి చర్చిస్తారు. ఆ తర్వాత ఎన్ని రోజులు సభ నిర్వహించాలనేది స్పీకర్ ఎన్నిక అనంతరం జరిగే బీఏసీలో నిర్ణయిస్తారు. మరోవైపు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలందరికీ అసెంబ్లీ కార్యదర్శి నరసింహాచార్యులు శుక్రవారం లేఖలు రాశారు. సభ్యులందరూ తప్పనిసరిగా ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జారీచేసిన ధ్రువీకరణ పత్రాన్ని తీసుకురావాలని కోరారు.

**సమావేశాలకు అసెంబ్లీ ముస్తాబు:** కొత్త శాసనసభ కొలువుదీరనున్న నేపథ్యంలో అసెంబ్లీ భవనానికి రంగులు వేసే పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. తాజాగా విద్యుద్దీపాలతో అలంకరించారు.

**భద్రతపై సీఎస్ సమీక్ష:** సీఎస్ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. భద్రత, ట్రాఫిక్ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.



## మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు శుభాకాంక్షలు తెలిపిన బడేటి చంద్రపాల్ గౌడ్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్ గౌడ్ ను బీసీ సంఘం నాయకులు బడేటి చంద్రపాల్ గౌడ్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బడేటి చంద్రపాల్ గౌడ్ మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ కు మంత్రి పదవి రావడం సంతోషంగా ఉందని అన్నారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు.

# కేసీఆర్‌కు హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ పూర్తి

హైదరాబాద్: మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ కు యశోద ఆసుపత్రి వైద్యులు హిప్ రిప్లేస్‌మెంట్ (తుంటి ఎముక మార్పిడి) శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. గురువారం రాత్రి ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌లో కాలుజారి పడిపోయిన కేసీఆర్‌ని కుటుంబ సభ్యులు సోమాజిగూడ యశోద ఆసుపత్రికి తరలించిన విషయం తెలిసిందే. డాక్టర్ ఎంవీ రావు ఆధ్వర్యంలోని వివిధ విభాగాలకు చెందిన వైద్యుల బృందం పరీక్షల అనంతరం హిప్ రిప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స చేయాలని నిర్ధారించారు. దీంతో శుక్రవారం సాయంత్రం వైద్యుల బృందం శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. కేసీఆర్ సతీమణి శోభ, కేటీఆర్, కవిత, హరీశ్‌రావు, సంతోష్ సహా పలువురు భారాస నేతలు ఉదయం నుంచి ఆస్పత్రిలోనే ఉండి కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకున్నారు. ఎనిమిది వారాల్లో కేసీఆర్ పూర్తిగా కోలుకుంటారని సర్జరీ అనంతరం యశోద ఆసుపత్రి వైద్యులు తెలిపారు.





**సర్జరీ అనంతరం కేసీఆర్‌ను యటికి తీసుకువస్తున్న వైద్యులు. చిత్రంలో పరిస్థితిని తెలుసుకుంటున్న కేటీఆర్, హరీష్‌రావులు.**

## ఎమ్మెల్యే లాస్య కు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



కంటోన్మెంట్, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ నియోజకవర్గం ఖరా?నాలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే లాస్యనందితను అధికారుల బృందం మర్యాదపూర్వకంగా కలిసారు. జీహెచ్ఎంసీ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు మెడికల్ అధికారులు, సిబ్బంది ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే లాస్యనందితను కలిసిన వారిలో ఈఈ సుదర్శన్, డీఈ ఆంజనేయులు, ఏఈ రవీందర్, ఎస్పీహెచ్ఓ రాజకుమారి, విశాల్ రాజ్, నాగార్జున, శ్వేత, శ్రీలక్ష్మి, యామిని, అమిత్ తదితరులు ఉన్నారు.



## నూతనంగా ప్రారంభమైన గ్రాండ్ సలాం రెస్టారెంట్

కంటోన్మెంట్, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోని డైమండ్ పాయింటు ప్రధాన చౌరస్తా సమీపంలోని గ్రాండ్ సలాం రెస్టారెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ చైర్మన్ గజ్జల నాగేష్ తో పాటు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు చెక్కుల మహేశ్వర్ రెడ్డి, ఆరో వార్డు బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు టింకు గౌడ్, హాజరై రెస్టారెంట్ ను ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఓనర్ షేక్ అజీమ్, షేక్ హుస్సేన్, షేక్ అదిల్ లు మాట్లాడుతూ.... మా యొక్క రెస్టారెంట్ లో స్పెషల్ బిర్యానీ, తందూరు, అరేబియన్, చైనీస్, ముగ్లాయ్, కబాబు వివిధ రకాల తెలంగాణ వంటలు చాలా రుచికరంగా వంటలను ప్రజలందరికీ అందుబాటులో ఉండే విధంగా, మా యొక్క రెస్టారెంట్ లో ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలందరూ మా యొక్క రెస్టారెంట్ ను రుచులను చూడాలని యజమాన్యం కోరారు.

## ఓయు లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



సికింద్రాబాద్, డిసెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మొట్టమొదటి సరిగా అధికారం చేపట్టిన రోజే దివ్యాంగులను గ్రహించిన సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగురాలు రజినీ కి ఉద్యోగ నియామక పత్రం అందించినందుకు దివ్యాంగుల అధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగుల జేఏసీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు దివ్యాంగులను పెన్షనర్స్ గానే గ్రహించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాకు సముచిత స్థానం కల్పించినందుకు రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. యూనివర్సిటీ లలో కాళిగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను దివ్యాంగులకు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

## నూతనంగా 'రా' జిమ్ ప్రారంభం..



జూబ్లీహిల్స్ డిసెంబర్ 8 (వాయిస్ టుడే ) రహమత్ నగర్ డివిజన్ శ్రీరామ్ నగర్ లోని ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగించుకొని వ్యాయామం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని 'రా' వ్యాయామశాల నిర్వాహకులు రఫి,, మొయివుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం రహమత్ నగర్ డివిజన్లోని శ్రీరామ్నగర్లో నూతనంగా వ్యాయామశాలను ప్రారంభించారు. మహిళలకు, పురుషులకు ప్రత్యేక టైమింగ్స్ లో ఫిట్నెస్ ట్రైనింగ్ ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. అతి తక్కువ ఫీజులతో తాము ట్రైనింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఈ నెల 30న ఓయూలో నిరుద్యోగ విజయోత్సవ సభ

సికింద్రాబాద్, డిసెంబర్ 08 (వాయిస్ టుడే ప్రతినిధి): ఈ నెల30న నిరుద్యోగుల అధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను నిర్వహించనున్నట్లు నిరుద్యోగ జేసి చైర్మన్ భీమ్ రావు నాయక్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భీమ్ రావు మాట్లాడుతూ..

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో నీళ్లు,నిధులు, నియామకాలు అనే నినాదంతో ఎన్నికల్లో గెలిచి గత పది సంవత్సరాలుగా సకాలంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వకుండా నిరుద్యోగ వ్యతిరేక పాలను కొనసాగించిన బీఆర్ఎస్ పార్టీకి నిరుద్యోగుల ఉసురు తగిలిందన్నారు. 30 లక్షల నిరుద్యోగులు ఏకమై రాజధాని నుండి ప్రతి పల్లె ,గ్రామం, తండాలకు కదిలి నిరుద్యోగులకు, ప్రజలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అన్యాయాన్ని వివరించామని చెప్పారు. గడిచిన ఎన్నికల్లో పల్లె పల్లెన ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావడంలో కీలక పాత్ర పోషించామని గుర్తు చేశారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనను కొనసాగడానికి మార్గం సుగమయిందన్నారు. దీనిలో భాగంగా నిరుద్యోగులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన భరోసాను, నమ్మకాన్ని గుర్తించుకొని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా నిరుద్యోగ విజయోత్సవ సభను ఈ నెల డిసెంబర్ 30న లక్ష మందితో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మిడతనపల్లి విజయ్ ,స్కాలర్ కోర్ర ఈశ్వర్ లాల్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హలావత్ మోహన్ నాయక్, తిరుపతి రెడ్డి , డా.బాలు నాయక్, బాబు నాయక్ ,చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.





## చివరి శ్వాస వరకు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తా : వెన్నెల



కంటోన్మెంట్, డిసెంబర్ 8 (వాయిస్ టుడే ప్రతినిధి) గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తారని, తన చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తానని, కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన, డాక్టర్ వెన్నెల గద్దర్ తెలిపారు.

ఈ సందర్భంగా వెన్నెల గద్దర్ మాట్లాడుతూ... ప్రజాయుద్ధనౌక అయిన తన తండ్రి గద్దరన్న బ్రతికి ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, రాహుల్ గాంధీలతో కలిసి, ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం పోరాటం చేశారని వెన్నెల తెలిపారు. యుద్ధం చేసే సమయంలో తన కత్తి విరిగిపోయిందేమో కానీ, చివరకు మాత్రం యుద్ధంలో రాజె గెలిచిండు, కాంగ్రెస్ పార్టీనే గెలిచిందని, వెన్నెల గద్దర్ సంతోషం వ్యక్తం చేశారు. తన తండ్రి వెన్నెల కోసమో, లేక డాక్టర్ చంద్ర కిరణ్ కోసమో ఉద్యమాలు చేయలేదని, ప్రజల కోసం ఉద్యమాలు చేశాడని, ఎక్కడైతే వివక్షత జరుగుతున్నదో అక్కడ ఉద్యమాలు చేశాడు కాబట్టే, ఎప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గద్దరన్న నిలిచిపోతాడని వెన్నెల తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పనిచేసిన నాయకులను, కార్యకర్తలను తన గుండెల్లో పెట్టుకొని చూసుకుంటారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాబట్టి, పార్టీ కోసం నిజాయితీగా పనిచేసిన వారందరికీ సముచిత స్థానం కల్పించడం కోసం తన సహాయం ఉంటుందని చెప్పారు. తను కూడా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు తన చివరి శ్వాస ఉన్నంత వరకు ప్రజలకు సేవ చేసుకుంటూ ఉంటానని, నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని వెన్నెల గద్దర్ చెప్పారు.

## ఎల్బీనగర్ లో శ్రీ శ్రీ ఫ్యాషన్ షోరూమును ప్రారంభించిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా సరికొత్త హంగులతో, సరికొత్త హంగులతో వస్త్రాలను రూపొందించి మార్కెట్ ధరల కంటే అతి తక్కువ ధరలకే అందిస్తూ ప్రజల మన్ననలు చూరగొనడం అభినందనీయమని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ లోని శ్రీలక్ష్మి వైట్ హౌస్ షాపింగ్ కాంప్లెక్స్ లో షాప్ నెంబర్ 127, 128లలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ ఫ్యాషన్ షోరూమును ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారులకు కావాల్సిన నాణ్యమైన వస్త్రాలు సరసమైన ధరలకు అందించడం సంతోషకరమని షోరూం నిర్వాహకులు గోలి ఆనంద్ రావును అభినందించారు. అంతకుముందు నిర్వాహకులు గోలి ఆనందరావు, గోలి కుమారి, గోలి చరణ్ బాబు అతిథులను శాలువలతో, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. శ్రీ శ్రీ ఫ్యాషన్ షోరూమ్ నిర్వాహకులు గోలి ఆనందరావు మాట్లాడుతూ మార్కెట్లో లభించే వెరైటీలకంటే తమ వద్ద మరిన్ని కొత్త వెరైటీ వస్త్రాలు సరసమైన ధరలకే అందిస్తున్నామని తెలిపారు. గత 25 ఏళ్లుగా తాను వస్త్ర వ్యాపారంలో ఉన్నానని, వినియోగ దారులకు నాణ్యమైన వస్త్రాలను అందించేందుకు తనవంతు కృషి చేస్తామని ఆయన హామీనిచ్చారు. షోరూమ్ ప్రారంభోత్సవం సందర్భంగా షోరూములో ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లింగాల రాహుల్ గౌడ్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి సతీమణి సచిదేవి, ఏపీ ఎమ్మెల్సీ పోతుల సునీత, ఒంగోలు కార్పొరేటర్ గోపి లక్ష్మీకోటేశ్వరమ్మ, ఎల్బీనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు రవి ముదిరాజ్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## యుజిడి పైప్ లైన్ పనులను ప్రారంభించిన డిప్యూటీ మేయర్



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 08) : ఈరోజు నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో నూతనంగా ప్రారంభిస్తున్న యూజీడీ పైప్ లైన్ పనులను, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ యూజీడీ పైప్ లైన్ పనులను నాణ్యతతో, త్వరగా పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 7వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంజునాథ్, 191 ఎన్టీఆర్ నగర్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, ఇంజనీర్ అరుణ్, కాంట్రాక్టర్ హరియా నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి సతీష్ చారి ను బీసీ జన సైన్యం జూబ్లీహిల్స్ అధ్యక్షుడిగా నియామకం..



జూబ్లీహిల్స్ డిసెంబర్ 8 (వాయిస్ టుడే) జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీసీ జన సైన్యం అధ్యక్షుడిగా బోరబండ డివిజన్ కు చెందిన కమ్మరి సతీష్ చారీ ను రాష్ట్ర బీసీ సంఘం కమిటీ సభ్యులు శుక్రవారం ఆయనను నియమిస్తూ అధికారిక పత్రాన్ని అందజేశారు. జన సైన్యం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చర్లపల్లి మనోజ్, ఇతర పెద్దల చేతుల మీదుగా సతీష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. అనంతరం సతీష్ మాట్లాడుతూ బీసీల కోసం తాను పనిచేస్తానని వారి సమస్యలను కమిటీ దృష్టికి, ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో పదవిని అందజేసిన జన సైన్యం పెద్దలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.



## అయ్యప్ప పడపూజలో పాల్గొన్న కార్పొరేటర్ రావుల శేషగిరి

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 08) : గాజులరామరం డివిజన్ కార్పొరేటర్ శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో అయ్యప్ప పడిపుజలో పాల్గొన్నారు. అనంతరం వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశర్వదించారు. ఈ కార్యక్రమంలో రావుల పృథ్వీ, మురళికృష్ణ, భరత్, శాండి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సర్దార్ జోగీందర్ సింగ్ ముల్తానీ



జూబ్లీహిల్స్ డిసెంబర్ 8( వాయిస్ టుడే) జోగేందర్ సింగ్ గత 15 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న నని. చాలామంది ప్రజలు అతనికి సహకరించిన మిత్రులను హేళన చేశారు. మీ పార్టీ ఎన్నికల విజయం సాధించ లేదు, రాదు అని కించపరిచినా.నేను, నా మిత్రులు మరియు నా సిక్కు సమాజం కాంగ్రెసు పార్టీ వెన్నంటి ఉన్నాము.

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో యూత్ జనరల్ సెక్రెటరీ గా పార్టీ కి మరియు ప్రజలకు సేవ చేస్తున్నానని తెలిపారు. ఎల్లవేళల రేవంత్ రెడ్డి వెన్నంటి ఉండి, రేవంత్ రెడ్డి గురించి అపోజిషన్ పార్టీలు నాయకుల హేళన చేసి మాట్లాడుతుంటే, సహించేది లేదని అన్నారు రేవంత్ రెడ్డి గారి గురించి ఎవరైనా మాట్లాడితే ఖబడ్దార్. ఆయన ప్రజల మనిషి భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఒక ఆడపడుచుకు జాబ్ ఇవ్వడం, తెలంగాణ రాష్ట్ర ఆడపడుచుల ఆశీర్వాదం పొందడం. ఇదే ఆయనకు పెద్ద ఆశీర్వాదం మరియు ఒక వరం అని మేము భావిస్తున్నాము కాంగ్రెస్ మేము ఎల్లప్పుడూ పార్టీకి పని చేస్తానని తెలిపారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కలిసిన ప్రజలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 08) : ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ని కలిసిన కొలన్ శ్రీనివాస్ రెడ్డి



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (డిసెంబర్ 08) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొల్లం శ్రీనివాస్ రెడ్డి శు క్రవారం రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువా తో సత్కరించి, బోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలకంటి లక్ష్మా రెడ్డి, వంశీ, ప్రేమ్ కుమార్ పలువురు పాల్గొని రాజ్ టాగూర్ గారికి శు భాకాంక్షలు తెలిపారు.

## విష్ణుపురి కాలనీలో వైన్స్ షాప్ ఏర్పాటు చేయొద్దు: కాలనీవాసులు

**అధికారులకు వినతిపత్రాలు అందజేసిన కాలనీవాసులు**



ఎల్బీనగర్, వాయిస్ టుడే: ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని విష్ణుపురికాలనీ ప్రధాన రహదారిపై వైన్స్ ఏర్పాటు చేయవద్దని విష్ణుపురి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యంరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సర్కిల్ ఉప కమిషనర్, ఎక్సైజ్ శాఖ అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. కాలనీవాసుల ఇళ్లను ఆనుకొని అక్రమంగా షెడ్డును నిర్మాణం చేస్తున్నారని వారు అధికారులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం విష్ణుపురికాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ముత్యంరెడ్డి, మనోహర్ రెడ్డి, వెంకటేష్ లు మాట్లాడుతూ కాలనీ ప్రధాని రహదారిపై వైన్స్ ఏర్పాటు చేయడం వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. అక్కడే బస్టాప్ ఉండడం వల్ల ప్రయాణికులకు అసౌకర్యంగా ఉంటుందని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో కాలనీవాసుమంతా ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముత్యం రెడ్డితో పాటు మనోహర్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాసాచారి, శివకృష్ణాచారి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ పై విజయం సాధించిన బీర్ల ఐలయ్యకు మంత్రివర్గంలో అవకాశం కల్పించండి

## కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొరిగే రమేష్

- ఓ నిరుపేద వ్యవసాయ రైతుబిడ్డ.. కొండను ఢీకొట్టాడు..ఓ ఉన్నత వర్గం అభ్యర్థిని గొంగిడి సునీత మహేందర్ రెడ్డిపై విజయం సాధించిన బిర్ల ఐలయ్య.
- కోట్ల రూపాయలు పంచినా... డబ్బులు బలాదూర్ అన్న ఆలేరు నియోజకవర్గ ప్రజలు..
- ప్రభుత్వ విప్ ను ఓడగొట్టిన నిరుపేద రైతు బిడ్డకు మంత్రివర్గంలో చోటు ఇవ్వమని రాష్ట్రవ్యాప్త కురుమల మొర.
- రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల కురుమల ప్రజానీకానికి ఏకైక ప్రజాప్రతినిధి..బీర్ల ఐలయ్య కు మంత్రివర్గంలో అవకాశం కల్పించండని రాష్ట్రవ్యాప్త కురుమల మొర.
- అందరికీ అన్నీ ఉన్నా.. సేవ చేసే భాగ్యం కొందరికే.. బిర్లా ఫౌండేషన్ చైర్మన్: ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య
- మీ సేవ చేసేందుకు సేవకుడిగా వచ్చాను.. అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపించారు సంతోషం.. ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య
- అన్నాఅంటే..నేనున్నానంటూ... అభయమిచ్చే ఆపద్బాంధవులు.. బీర్ల ఐలయ్య
- యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో మీ బిడ్డగా ముందుకు వచ్చాను..బీర్ల ఐలయ్య
- సైదాపురం సర్పంచ్, నీటి సంఘం చైర్మన్, పాల సంఘం చైర్మన్, యాదగిరిగుట్ట ఎంపీటీసీ బీర్ల ఐలయ్య రాజకీయ నేపథ్యం..వారి అన్న బిర్ల శంకర్ ప్రస్తుతం సర్పంచ్గా కొనసాగుతున్నారు.



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి): ఓ నిరుపేద వ్యవసాయ రైతుబిడ్డ..ప్రజాసేవే తన పరమార్థమన్నాడు..ఆలేరు నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పనిచేశాడు..అందుకే ప్రజలు ఆదరించారు..ప్రజాభిమానం పొంది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆలేరు నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించారు..ఆయనే బిర్లా ఫౌండేషన్ చైర్మన్,ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.. ప్రత్యర్థికి..అదరలేదు..బెదరలేదు. కొండను ఢీకొట్టాడు..అత్యధిక మెజార్టీతో ఆలేరు ఎమ్మెల్యేగా బీర్ల ఐలయ్య విజయం సాధించాడు..గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వ విప్ గా ఉన్న..ఉన్నత వర్గాల బిడ్డ ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ఓడించి..50 వేల మెజార్టీతో బిర్ల ఐలయ్య విజయం సాధించిన విషయం విధితమే. బి ఆర్ ఎస్ అభ్యర్థిని కోట్ల రూపాయలు కుమ్మరించినా.... ప్రజలు ధర్మానికి మొగ్గు చూపారు... రెండు పర్యాయాలు గెలిపించిన గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

జరిగిన ఎన్నికల్లో మూడోసారి ప్రజలను ఓట్లు అడగడానికి వెళ్తే, ఇక.. మీ సేవలు చాలు.. చాలమ్మా అంటూ..గత 25 సంవత్సరాలుగా స్వచ్ఛంద సేవకుడిగా పని చేస్తూ.. అన్నా అంటే..నేనున్నానంటూ.. ప్రజల ముందుకు వస్తూ.. ప్రజలతో మమేకమై ప్రజాభిమానం పొందిన బీర్ల ఐలయ్య..ప్రభుత్వ విప్పు అయిన గొంగిడి సునీత మహేందర్రెడ్డి ని ఓడించి ఆలేరు నియోజకవర్గంలో విజయదుంది మోగించారు. రాష్ట్రవ్యాప్తంగా 50 లక్షల జనాభా ఉన్న కురుమ జనాభా కు చెందిన ఏకైక ప్రజా ప్రతినిధి..ఆలేరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచిన బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొరిగే రమేష్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఆయన "వాయిస్ టుడే ప్రతినిధితో" మాట్లాడుతూ కోట్లాది రూపాయల ఖర్చు చేసిన ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఓ ఉన్నత వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే అని, రెండు పర్యాయాలు అధికార బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచి ఆలేరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయకపోవడంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఓటమి చవి చూసిందని, ప్రజల ముందు ఆమె డబ్బులు బలాదూరని ఆయన అన్నారు. ప్రజలకు సేవ చేసే నాయకుడే మాకు కావాలని మా నిరుపేద కురుమ వ్యవసాయ రైతుబిడ్డ బీర్ల ఐలయ్య సేవలను చూసి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రజలు పట్టం కట్టడం నిజంగా అన్యాయాన్ని ఎదిరించి.. ధర్మానికి ప్రజలు పట్టం కట్టారని, అలాంటి వ్యక్తికి 50 లక్షల కురుమ సంఘం ప్రజానీకానికి ప్రజా ప్రతినిధిగా..చట్టసభల్లో అడుగుపెట్టడం ఎంతో సంతోషదాయకమని,అలాంటి కురుమ సంఘం నుంచి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏకైక ఎమ్మెల్యేగా విజయం సాధించిన బీర్ల ఐలయ్యకు టిపిసిసి అధిష్టానం గుర్తించి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి బీర్ల ఐలయ్యకు రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించి ఆయన సేవలను ఉపయోగించుకోవాలని ఆయన అధిష్టానాన్ని కోరారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేగా గెలుపొందిన ఏకైక కురుమ బిడ్డ,బిర్ల ఐలయ్యకు మంత్రి పదవి ఇప్పించాలని కోరుతూ,కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధి రామయ్యను, మల్లికార్జున్ కరిగేను త్వరలో కలుస్తామని కురుమలు తెలిపారు. ఆయనతో పాటు కురుమ అధ్యక్షుడు రేవు కిష్టయ్య,గొరిగె పెద్ద మల్లేశం,బెల్లం గట్టయ్య, కురుమ ఉపాధ్యక్షులు చౌదరిపల్లి పర్వతాలు,ప్రధాన కార్యదర్శి చిందం వెంకటేష్,ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు గొరిగే ఐలయ్య,ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు భూమండ్ల శ్రీశైలం,జోన్ యువత అధ్యక్షుడు బండారి మంజుల, జోన్ మహిళా అధ్యక్షురాలు సోము బాలమని, ఉప్పల్ మహిళా అధ్యక్షురాలు మాటే నరసింహ, జెన్న రఘు,కురుమ సంఘం రాష్ట్ర, జిల్లా,మండల, గ్రామ నాయకులు, ఆలేరు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## ఎంఎల్ఏ బండారి లక్ష్మారెడ్డిని కలిసి అభినందనలు తెలిపిన గౌడ సంఘం సభ్యులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైన శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని చర్లపల్లి గౌడ సంఘం సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు.

గతంలో తెలుగుదేశం ప్రభుత్వం కేటాయించిన 5ఎకరాల స్థలం సమస్యను పరిష్కరించాలని లక్ష్మారెడ్డిని గౌడ సంఘం సభ్యులు కోరారు. ఈ సందర్భంగా గౌడ సంఘం సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష,కార్యదర్శులు కాసుల ఆనంద్ రాజ్గౌడ్,రుద్రగోని రాంచందర్ గౌడ్, రాగీరు నర్సింహ గౌడ్,నిమ్మల అశోక్ గౌడ్,బొడిగె రాజుగౌడ్,కె ప్రేమ్ గౌడ్,ఆర్ నాధం గౌడ్,కె బాలకృష్ణ గౌడ్,ఆర్ బాబు గౌడ్,బి ్గనేశ్వర్ గౌడ్, శ్రీరాములు గౌడ్, బి క్రాంతి గౌడ్, బి రజనీకాంత్ గౌడ్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తానన్న వ్యక్తి దారుణ హత్య

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా : జడ్చర్ల మండలంలో కలకలం రేపింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల్లోకెళితే జడ్చర్ల మండలంలోని ఆలూరు గ్రామానికి చెందిన మల్లికార్జున్ (35) గురువారం రాత్రి గ్రామంలోని తన వ్యవసాయ పొలం వద్దకు వెళ్లివస్తానని ఇంట్లో నుంచి వెళ్ళాడని తెలిపారు. ఎంతకు మల్లికార్జున్ ఇంటికి చేరుకోకపోవడంతో భార్య మంజుల శుక్రవారం ఉదయాన్నే వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి చూడగా మల్లికార్జున్ వరి ధాన్యం కుప్పల పక్కన తీవ్రగాయాలతో మృతి చెంది ఉండడాన్ని గమనించి బోరున విలపించింది. ఈ విషయాన్ని గ్రామస్తులు జడ్చర్ల పోలీసులకు సమాచారం అందించారు. దీంతో జడ్చర్ల పట్టణ సీఐ రమేష్ బాబు తన సిబ్బందితో ఆలూరు గ్రామంలోని ఘటనా స్థలానికి చేరుకొని మల్లికార్జున్ మృతదేహాన్ని పరిశీలించి పరిసరాలను పరిశీలించారు.


గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలు అదృశ్యం... మల్లికార్జున్ పై గుర్తుతెలియని వ్యక్తులు మారునా యుధాలతో దాడి చేసి హత్య చేశారని గుర్తించిన సీఐ ఘటన స్థలం వద్దకు క్లూస్ టీం ను రప్పించి నిందితుల ఆధారాల కొరకు అన్వేషించారు. కాగా గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే మల్లికార్జున్ ను హత్య



చేయాల్సిన అవసరం ఎవరికి ఉందని అక్రమ సంబంధం నేపథ్యంలోనే మల్లికార్జున్ హత్య కావించబడ్డాడా..? లేక మరే ఇతర కారణాలు ఉన్నాయా..? అనే అనుమానాలు గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.

కాగా ప్రశాంతంగా ఉండే గ్రామంలో మల్లికార్జున్ హత్య వార్త కలకలం రేపింది. కాగా ఈ హత్య కోణంలో మృతుడి భార్యతో పాటు మరి కొందరి పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేపడతామని హంతకులు ఎంతటి వారైనా సరే చట్టం ముందు దోషులుగా నిలబెడతామని అన్నారు.

## కాంగ్రెస్ సిఎం ప్రమాణ స్వీకారం లో బిఆర్పి పార్టీ అధ్యక్షులు ఎండ్రేల్లి వెంకటస్వామి



హైదరాబాద్ డిసెంబర్ 8, వాయిస్ టుడే ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి తోపాటు మంత్రుల ప్రమాణస్వీకార మహెూత్సవానికి భారతీయ రిపబ్లికన్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది ఎండ్రేల్లి వెంకటస్వామి అతిధి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ పథకాల పైన తొలి సంతకం చేసిన ముఖ్యమంత్రికి ఈ ప్రాంత ప్రజల కొరకు నిరంతరం పనిచేసే మంత్రులు ప్రమాణ స్వీకారం చేసిన మంత్రులకు శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. అన్ని గ్రామాల పేద వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అందించేందుకు ముందుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధినేత అతిరథ మహారథులు, భారతీయ రిపబ్లికన్ పార్టీ కార్యకర్తలు, జిల్లా నాయకులు కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## 67వ ఎస్ జి ఎఫ్ ఐ కరాటే పోటీలకు ఎంపికైన గన సంతోషిని రెడ్డి



హైద్రాబాద్ (వాయిస్ టుడే ప్రతినిధి): ఈనెల 5, 6, 7 తేదీల్లో నల్గొండలో జరిగిన 67వ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలు, నేషనల్ కరాటే టీం సెలక్షన్ లో హైదరాబాద్ జిల్లా నుండి 17 ఏళ్లలోపు బాలికల -60కిలోల విభాగంలో జి. గన సంతోషిణిరెడ్డి బంగారు పతకం సాధించి ఈనెల 16 నుండి 19 వరకు ఢిల్లీలో జరిగే 67వ ఎస్ జి ఎఫ్ జాతీయ పోటీలకు అర్హత సాధించింది.

గురువారం నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఈ విషయం వెల్లడించారు.ఈ కార్యక్రమంలో టీం మేనేజర్ ఎ. జోసెఫ్ బాలికల టీం కోచ్ హారతి పాల్, బాలరాజ్ జీవీఆర్ కరాటే అకాడమీ డైరెక్టర్ డాక్టర్ జి ఎస్ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు పక్కగా అమలు చేస్తాం

## రాయికల్ కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఇట్టి సందర్భంగా పట్టణ అధ్యక్షులు మ్యకల రమేష్ మాట్లాడుతు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చింతించకండి, రంది పాడ కండి కాంగ్రెస్ పార్టీ అధికారం స్వీకరించే సమయంలోనే కంగారు పడి ప్రెస్ మీట్ పెట్టడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీల అమలు పైల్ పై సంతకం చేశారని, త్వరలోనే అన్ని పథకాల అమలు అవుతాయని అన్నారు బస్సు ఉచితం గురించి మాట్లాడిన తమరు మండలంలోని తొమ్మిది సంవత్సరాలుగా బస్సులు రాని అనేక గ్రామాలు ఉన్నాయని మర్చిపోయారా?, ప్రజలు మీకు విన్నపించుకున్న మీరు పట్టించుకోలేదు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎద్దేవా చేస్తూ అరు గ్యారెంటీలపై ప్రమాణం చేసి పేపర్ రాసిచ్చినారు అంటూ తొందర పాటు వ్యాఖ్యలు తగవని

ముఖ్యంగా తమరు రైతుల గురించి మాట్లాడినారు క్వింటాలు వరి ధాన్యం పై పది కిలోలకు పైగా ధాన్యం కోత పెట్టింది మీరు, ప్రభుత్వం కాదా? మీరు రైతుల ధాన్యం కొనకుండా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు మర్చిపోయారా , రైతుబంధు నిలిపి వేశారని ఎద్దేవా చేశారు. రైతుబంధు ఇస్తాం కానీ ప్రచారానికి వాడకండి అని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెప్పిన మీ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు రైతుబంధు పై ప్రచారం చేయడంతో ఆగిపోయింది దానికి కారణం మీ పార్టీ,మీరే కదా,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తప్పా మీ హాయంలో రాయికల్ మండలంలో అతి తక్కువ ఇండ్లు మంజూరు అయ్యాయి అని పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ అరవై మూడు ఇండ్లకు ముగ్గులు పోసి గోడలు కట్టి వదిలెయ్యడంతో అవి శిథిలావస్థకు చేరుకున్నా పూర్తి చెయ్యడం లేదు. కానీ గొప్పలుచెప్పుకుంటున్నారు, రాయికల్ చరిత్రలో అనేక దశలుగా గ్రామ గ్రామాన ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ,కాలంలో అత్యధిక ఇండ్లు కట్టించాం అని గతంలో మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు హాయంలో కుడ బీసీ కాలనీ ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇచ్చిన ఘనత మా పార్టీదే అనితమరి బి అర్ ఎస్ ప్రభుత్వం దళిత బంధు,గృహ లక్ష్మి, ఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారని గుర్తుంచుకోవాలనీ అన్నారు.

కాంగ్రెస్ అన్ని హామీలను అమలు చేస్తుంది హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ ఎద్దండి భూమా రెడ్డి మాట్లాడుతు ప్రభుత్వం పూర్తిగా కొలువు తీరక ముందే ఇష్టరీతిగా వ్యాఖ్యలు చేయడం హుందాతనం కాదని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గుర్తుంచుకోవాలని అన్నారు. జీవన్ రెడ్డి ప్రమాణం చేసిన అరు గ్యారెంటీ లు వారి స్వంత పథకాల మీద కావు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అని వాటిలో ఖచ్చితం ప్రతిదీ అమలు జరుగుతుందని అన్నారు తమరు తొమ్మిది సంవత్సరాలలో తమరు ఏం చేశారో ప్రజలకు చెప్పాలనీ హితువు పలికారు,మండల కేంద్రంలో రాత్రి అయిందంటే బస్సు సౌకర్యం లేదని దాంతోపాటు డిగ్రీ కళాశాల ఇచ్చినట్టే ఇచ్చి వెనక్కి గుంజుకున్నారని, అగ్నిమాపక కేంద్రం తదితర సమస్యలున్న తమరు ఎలాంటి సమస్య తీర్చలేదని , అక్కడక్కడ ఇటీవల సోషల్ మీడియాలో చూస్తున్నా అసెంబ్లీలో నిద్రపోయిన చరిత్ర ఎమ్మెల్యే మీరు ప్రజల గురించి ప్రశ్నించే చేసే సమయంలో నిద్రపోయిన మీరు కూడ మాట్లాడడం విడ్డూరంగా ఉందని ప్రభుత్వం కొలువు తీరుతున్న సమయంలో తొందరపాటు తగదని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకొని హుందాగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎద్దండి దివాకర్, కోయ్యాడి మహిపాల్, గుర్రం మహేందర్, రవీందర్ రెడ్డి బాపురపు నర్సయ్య, మామిడి పెల్లి రమేష్,కోడిపెల్లి ఆంజనేయులు, కడకుంట్ల నర్సయ్య, సతీష్, సాగర్, ఖలీల్,లక్ష్మి నారాయణ, అశోక్, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## మావోయిస్టు దళ సభ్యుని అరెస్ట్

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 8 (వాయిస్ టుడే) గోదావరిఖని: సి పి ఐ (మావోయిస్ట్) పార్టీ కోల్ బెల్ట్ ఏరియా లో తన ప్రభవాన్ని పునరుద్ధరించు కోవడానికి చేసే ప్రయత్నాలలో బాగంగా.... సి కా స కార్యకలాపాలను విస్తరించడానికి గోదావరిఖని కి వచ్చిన మావోయిస్ట్ పార్టీ సభ్యుడిని అరెస్ట్ ..

రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపిఎస్., మీడియా తో మాట్లాడుతూ.... గోదావరిఖని అర్ధరాత్రి పోలీసులు పెట్రోలింగ్ చేస్తూ గా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలిసులు అతడిని సమీపించగా పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేసినాడు. వెంటనే పట్టుకొని విచారించగా అతని వద్ద సంచి అందులో వాల్పోస్టర్లు. ఉన్నాయి. అతడు సి పి ఐ మావోయిస్ట్ పార్టీ సభ్యుడిగా..సికాస కార్య కలాపాలను విస్తరించడానికి పార్టీ ఆదేశాలతో గోదావరీఖని కి వచ్చినట్టు తెలిపినాడు.

నిందితుడు అవినాష్, బి. ఎస్. సి.(నర్సింగ్) పూర్తి చేసి తన గ్రామంలో ప్రింటింగ్ ప్రెస్ నడుపుతూ వుండే వాడు. ఆ క్రమంలో అక్కడ ఉన్న ప్రజా సంఘాల వారు కర పత్రాల ముద్రణ కోసం వచ్చి పోయే వారు. వారి పరిచయం ద్వారా సి.పి. ఐ . (మావోయిస్టు) పార్టీతో సంబంధాలు ఏర్పడి వారి భావజాలం పట్ల ఆకర్షితుడైనాడు. సుమారు రెండు సంవత్సరముల క్రితం సి.పి. ఐ . (మావోయిస్టు) పార్టీలో చేరి పని చేస్తున్నాడు. ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సింగరేణి కార్మిక సమాఖ్య విభాగం ఆదేశాల మేరకు తాను ఇక్కడ గోదావరిఖనిలో సికాస కార్యకలాపాలను విస్తరించే పనిలో భాగంగా గోదావరిఖని వచ్చినాడు. స్వాదీనం చేసుకున్న వస్తువుల. వివరాలు ఆతని వద్ద నుండి కొన్ని వాల్ పోస్టర్లు స్వాధీనం చేసుకోవడమైనది. నిందితుడి వివరాలు. పామిడిమల్ల అవినాష్, ఏ మల్లేష్ S/o. వరప్రసాద్, 29. R/o. సాతులూరు గ్రా., నాదెళ్ల మండలం, పల్నాడు జిల్లా ఆంధ్రప్రదేశ్.

## నాట్యం మయూరికి సుధా చంద్రన్ శుభాకాంక్షలు



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణానికి చెందిన దివ్యంగురాలు బొమ్మకంటి నాగరాజు గౌతమి ల కూతురు అంజన శ్రీ ఒక కాలు లేకున్నా కృత్రిమ అవయవం అమర్చుకుని సాధారణ నృత్య కళాకారునిల అత్యంత కష్టాతరమైన భారత కూచిపూడి నాట్యలు చేస్తూ అనేక ప్రదర్శనలు ఇచ్చి జూనియర్ సుధా చంద్రన్ గా పేరు తెచ్చుకుంది. అంజన పుట్టినరోజు సందర్భంగా సినిమా నటి, నాట్య గురువు, సుధా చంద్రన్ చారవాణి ద్వార వీడియో కాల్ చేసి ఆమెకు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు అందజేశారు.

## 450 గ్రా గంజాయి పట్టివేత వ్యక్తి అరెస్ట్...!




పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 8 (వాయిస్ టుడే) గోదావరిఖని: గంజాయి అక్రమంగా నిల్వా ఉంచిన వ్యక్తిని పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు 450 గ్రాముల గంజాయి స్వాధీనం..గౌస్ పాషా. సలీం. పరుశురాం నగర్, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లా.

వివరాలకు వెళ్ళితే.. గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరుశురాం నగర్ లోని ఒక ఇంట్లో గంజాయి ఉన్నదనే నమ్మదగిన సమాచారం మేరకు ఇంటీనీ తనిఖీ చేయగా 450 గ్రాములు డ్రై గంజాయి లభించింది. దీని విలువ సుమారు,10,000/- రూపాయలు ఉంటుంది. అనంతరం అతడిని విచారించగ అతని పేరు %వీఎ% గౌస్ పాషా. అని తెలిపి చెడు అలవాట్లకు, గంజాయి కి బానిసై గంజాయి తను తాగడం కోసం మరియు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదగించాలనే దురుదేశ్యంతో మహారాష్ట్ర బల్లార్ష లో ఒక గుర్తు తెలియని వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి గోదావరిఖని ప్రాంతంలోని అమాయకపు స్టూడెంట్స్, యువత కి ఎక్కువ ధరకు అమ్ముతానని తెలపడం జరిగింది. నిందితున్ని అతని వద్ద లభించిన గంజాయి స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ కోసం గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో అప్పగించడం జరిగింది.



## మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 8 (వాయిస్ టుడే) గోదావరిఖని. హైదరాబాద్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్ లోని. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి. శాల్వా కప్పి పూల బోకే తో అభినందించిన రామగుండం నియోజకవర్గ శాసన సభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ . ఈ సందర్భంగా . రామగుండం నియోజకవర్గ సమస్యల.పలు విషయాలపై చర్చించారు.

## మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ డిమాండ్



భీమదేవరపల్లి (వాయిస్ టుడే) డిసెంబర్ 8: ఆర్మూర్ నియోజవర్గంలో బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన షాపింగ్ కాంప్లెక్స్ బకాయిలు ఎగ్గొట్టిన బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కర్ణాకర్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి టీఎస్ ఆర్టీసీ స్థలంలో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ కిరాయి, విద్యుత్ బిల్లులు సుమారు రూ.10 కోట్ల వరకు బాకీ ఉన్నారని, ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టిన జీవన్ రెడ్డి, తన అనుచరులపై విచారణ చేపట్టాలని కోరారు. తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అక్రమాలకు పాల్పడుతున్న జీవన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళలు ఉచిత బస్‌ను వినియోగించుకోండి

### -డిపో మేనేజర్ జి.వేదవతి



మెట్ పల్లి (వాయిస్ టుడే) డిసెంబర్:08 జగిత్యాల్ జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని టిఎస్ఆర్టిసి డిపో మేనేజర్ మెట్పల్లి మహిళలకు శుభవార్త తెలియజేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా రేపు "మహాలక్ష్మి పథకం"ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు ఎక్స్ ప్రెస్,ఆర్డినరీ బస్సులలో ఉచిత ప్రయాణం ను లాంఛనంగా తేది 09-12-2023 మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత ప్రారంభంతో తెలంగాణ రాష్ట్రం మొత్తంలో మహిళలకు ఎక్స్ ప్రెస్, పల్లె వెలుగు బస్సులలో ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ప్రభుత్వ ఆధారిత గుర్తింపు కార్డును ఏదైనా చూపించి ప్రయాణించవచ్చును.కావున ఇట్టి అవకాశాన్ని మెట్ పల్లి పట్టణ పరిసర ప్రాంత మహిళా అందరు వినియోగించుకోవాలని మెట్ పల్లి డిపో మేనేజర్ జి.వేదవతి కోరరు.

## కానిస్టేబుల్ దేవయ్యకు తోటి బ్యాచ్ ఉద్యోగులు 2. 65.000 ఆర్థిక సహాయం. మానవత్వం చాటారు!



పెద్దపల్లి జిల్లా: డిసెంబర్. 8 (వాయిస్ టుడే) గోదావరిఖని. గోదావరిఖని వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో విధులు నిర్వహిస్తు హెడ్ కానిస్టేబుల్ దేవయ్య అనారోగ్య తో మృతి చెందాడు. దేవయ్య కు శుక్రవారం నాడు తన సొంత ఊరు పెద్దపల్లిలో వారి కుటుంబానికి 2000వ సంవత్సరం బ్యాచ్. చెందిన పోలీసు కానిస్టేబుల్ మిత్రులు అందరూ కలిసి ఆర్థిక సహాయంగా 2,65,000 (రెండు లక్షల అరవై ఐదు వేల) రూపాయలు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమం లో సంపత్ రెడ్డి, లక్ష్మిపతి, ఏలీయా, సాంబరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.




## వాగ్దేవి డిగ్రీ కళాశాల ఫ్రెషెస్ పార్టీ వేడుకలు

వాయిస్ టుడే: మెట్ పల్లి డిసెంబర్:08 : మెట్ పల్లి పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషెస్ పార్టీ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం వాసవి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని కళాశాల డైరెక్టర్లు జ్యోతి ప్రజ్వలన చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.అనంతరం జూనియర్ విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు తమ సందేశాలను తెలియజేశారు. కాగా విద్యార్థని,విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కరస్పండెంట్ వేణు గోపాల్,ప్రిన్సిపాల్ కోలు రవి,డైరెక్టర్ లు కమలాకర్ రావు,ఇల్లేందుల శ్రీనివాస్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పొన్నం గెలుపుతో మొక్కు తీర్చుకున్న మంజుల



భీమదేవరపల్లి వాయిస్ టుడే డిసెంబర్ 8 :హుస్నాబాద్ నియోజకవర్గం నుండి పొన్నం ప్రభాకర్ గెలిస్తే కొత్తకొండ వీరన్న కు 101 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్న సామాజిక సేవకురాలు కర్ణ గంటి మంజుల పొన్నం మంత్రి కావడంతో శుక్రవారం నాడు భీమదేవరపల్లి మండలం కొత్త కొండలోని వీరభద్ర స్వామి గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కు చెల్లించుకున్నారు అనంతరం ఆమె ప్రెస్ మీట్ లో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆలయాన్ని సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆలయాన్ని ఐదు కోట్లు వెచ్చించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చాడని ఆ దేవుని దయవల్ల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని త్వరలోనే ఆలయానికి నిధులు మంజూరు చేస్తారనే నమ్మకం ఉందని అన్నారు తెలంగాణ ఉద్యమకారునిగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ %బ%నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు తనకు ఏ బాధ్యతలు అప్పగించిన న్యాయం చేకూర్చానని ఆమె అన్నారు.

## కలెక్టరేట్లో టీఎన్జీవోస్ సంబరాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 (వాయిస్ టుడే) తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రామారెడ్డి జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవోఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయావరణంలో జడ్పిటిసి తో కలిసి టీఎన్జీవోఎస్ అధ్యక్షుడు నరాల వెంకటరెడ్డి తోటి సభ్యులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోఎస్ జిల్లా కార్యదర్శి సాయిలు, సభ్యులు సాయి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

### మాదిగ విద్యార్థి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గడ్డం సంపత్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 (వాయిస్ టుడే) ప్రస్తుతం జరుగుతున్న శీతకాల పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి నరేంద్ర మోడీ సర్కారు చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని మాదిగ విద్యార్థి జిల్లా అధ్యక్షుడు గడ్డం సంపత్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గత 30 ఏళ్లు ఎస్సీ వర్గీకరణ కోసం సామాజిక ఉద్యమం జరుగుతున్నప్పటికీ.. న్యాయమైన అంశాన్ని ఆయా రాజకీయ పార్టీలు కేవలం ఎన్నికల లబ్ది కోసం వాడుకుంటున్నాయన్నారు. దీని వల్ల ఎస్సీలోని అనేకమైన వర్గాల వారికి ఉద్యోగ, ఉపాధి, విద్యారంగాల్లో నష్టం వాటిల్లుతుందన్నారు. మాదిగల న్యాయమైన ఆకాంక్ష ను నెరవేరుస్తామని నరేంద్ర మోడీ చెప్పిన మాట నిలబెట్టుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. శీతాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16న ఛలో డిల్లీ కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. వెంటనే నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించి మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం చేయాలన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 9 డిసెంబరు, 2023



## ఈసీఐసి హైదరాబాద్‌కు పంపిన పనిచేయని కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు వి వి ప్యాడ్ యంత్రాలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8 (వాయిస్ టుడే) పనిచేయని కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, వి వి ప్యాడ్ యంత్రాలను శుక్రవారం ఈసీఐసి హైదరాబాద్ కు పంపినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. శుక్రవారం ఆయన కామారెడ్డి లోని స్ట్రాంగ్ రూమ్ను, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ కు తాళం వేసి సీజ్ చేశారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.




## ఉచితంగా మోకాళ్ళ చిప్ప మార్పిడి


నల్గొండ, డిసెంబర్ 8(వాయిస్ టుడే ) తెలంగాణ సాయుధ పోరాట యోధులు, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మల్లు వెంకట నరసింహారెడ్డి 19వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఎం వివిన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండ ఐఎంఏ సహకారంతో సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో ప్రతి ఏటా నిర్వహించే ఉచిత మోకాలు చిప్పల శస్త్ర చికిత్సలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల సత్యవతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంవిఎన్ ట్రస్ట్ కార్యనిర్వహణ కార్యదర్శి పి. నర్సిరెడ్డి మాట్లాడుతూ ఎం వి ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతినెల మూడవ ఆదివారం నర్రా రాఘవరెడ్డి ప్రజా వైద్యశాల ఎం వి ఎన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షుగర్, బిపి, పక్షవాతం, ఫిట్స్ ఉన్న సుమారు 300 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇటీవలే అక్టోబర్ 12వ తేదీ ఆర్థోపెడిక్ డే సందర్భంగా 150 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేయడమే జరిగిందని తెలిపారు. డాక్టర్ అరుణ్ రెడ్డి మాట్లాడుతూ మోకాలు నొప్పులతో ఇబ్బంది పడుతున్న ఇద్దరు పేదవారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవలే నిర్వహించిన శస్త్ర చికిత్స అరుదైనదని శస్రా చికిత్స విజయవంతం గా చేసిన సత్యవతి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వైద్యుల ను అభినందించారు. ఎవరైనా దాతలు ముందుకు వస్తే సేవలను మరింత ముందుకు తీసుకువెళతామని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ రామ్ మనోహర్,డాక్టర్ చైతన్య, వైద్యశాల మేనేజ్మెంట్ సూరేపల్లి సత్యం, కంప్యూటర్ ఫ్యాకల్టీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 12 నుండి గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెను జయప్రదం చేయండి

మునగాల డిసెంబర్ 8(వాయిస్ టుడే ) ఆఫ్ గ్రామీణ డాక్ సేవక్ల పిలుపుమేరకు ఈనెల 12నుండి గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మెను జయప్రదం చేయాలని శుక్రవారం మునగాల గ్రామ పంచాయతీ ఆవరణంలో సమ్మె పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామీణ తపాలా ఉద్యోగుల సూర్యాపేట డివిజన్ కన్వీనర్ జి.నాగరాజు మాట్లాడుతూ గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8గంటల పని, పెన్షన్తో సహా అన్ని ప్రయోజ నాలు మంజూరు చేయాలని, సీనియర్ ఉద్యోగులకు 12,24, 36సంవత్సరాల సర్వీస్కు అదనపు ఇంక్రిమెంట్ మంజూరు చేసి ఆర్థిక ఉన్నతి కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ రూ.5 లక్షలకు, గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలని, కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని, టార్గెట్ మేళా వేధింపులను నిలిపివేయాలని తదితర సమస్యల పరిష్కారం కోసం సమ్మెను చేపట్టినట్లు తెలిపారు. ఈ సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగు లందరు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిపి ఎంలు, ఏ బిపి ఏం లు వెంకటరమణ రెడ్డి, బ్రహ్మ చారి,మాన్సుర్ అలీ, పి.పుల్లయ్య, యాకన్నా, సనిల్, సందీప్, నరేష్, దివ్య, స్వాతి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## హన్మకొండ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అగ్ని ప్రమాదం



హన్మకొండ డిసెంబర్ 08(వాయిస్ టు డే ప్రతినిధి ) హన్మకొండ నగరంలోని ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి లో షార్ట్ సర్క్యూట్ కారణంగా శుక్రవారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. హాస్పిటల్‌లోని స్టోర్ రూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గుర్తించిన సిబ్బంది వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వటంతో . సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి అపాయం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది....

# కమ్యూనిస్టులకు గెలుపు, ఓటములు సహజం

**ఓడిన, గెలిచిన ప్రజాపక్షమే.**

**వచ్చిన ఫలితాలను విశ్లేషించుకుంటాం....**

**ప్రజా ఉద్యమాలకు పదును పెడతాం....**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**




కోదాడ: డిసెంబర్ 8(వాయిస్ టుడే ప్రతినిధి ). అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలపై విశ్లేషించుకొని భవిష్యత్తులో ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని సుందరయ్య భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. కమ్యూనిస్టులు గెలిచిన,ఓడిన ప్రజాపక్షమే ఉంటారన్నారు. సీట్లు ముఖ్యం కాదన్నారు. సూర్యాపేట జిల్లాలోప్రజా పునాది కలిగిన హుజూర్ నగర్, కోదాడ నియోజకవర్గాల్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందన్నారు. ఎన్నికల్లోకాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపిఇతర పార్టీలు విచ్చలవిడిగా మద్యం, డబ్బు వెదజల్లి ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి గెలిచారని అన్నారు. రెండు నియోజకవర్గాలలో రూపాయ పంచకుండా ప్రజల ఓట్లను పొందినఏకైక పార్టీ సిపిఎం మాత్రమే అన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని అభివృద్ధిని చేస్తామన్నారు. వచ్చిన ఫలితాలను విశ్లేషించుకుని భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల మూలంగా దెబ్బతిన్నపత్తి,వరి పంటలనుప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వరి,పత్తి పంటలకు ఎకరాకు 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నామనిఅన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి మా పార్టీగా సంపూర్ణమైన సహాయ సహకారాలుఅందిస్తామన్నారు. ప్రజా, కార్మిక, రైతాంగ సమస్యలనుపరిష్కరించకపోతేఉద్యమాలు నిర్వహిస్తామనిఅన్నారు. సిపిఎం పార్టీమునగాల మండల కార్యదర్శిచందా చంద్రయ్యఅధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులుజిల్లపల్లి నరసింహారావు, దేవరం వెంకటరెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, మిట్ట గనుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, జుట్టుకొండ బసవయ్య, సిపిఎం సీనియర్ నాయకులు రాపోలు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడుపుతా

### నియోజకవర్గం ఎమ్మెల్యే రామారావు పటేల్

### మార్కెట్ కమిటీని సందర్శించిన ఎమ్మెల్యే



ముధోల్ నియోజకవర్గం ఆర్సి ఇంచార్జ్ వాయిస్ టుడే ప్రతినిధి: ముధోల్ నియోజకవర్గం లోని బైంసా మార్కెట్ కమిటీ సర్వసభ్య సమావేశంలో భాగంగా నూతనంగా ఎన్నికైన ముధోల్ శాసనసభ సభ్యుడు పవర్ రామారావు పటేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు కమిటీ సభ్యులు తో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా శాలువా సత్కరించి ఘనంగా ఆహ్వానం పలకడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ. భైంసా పట్టణం నందు మార్కెట్ కమిటీలు రైతులకు గిట్టుబాటు ధర. కల్పించడంలో కృషి చేస్తానని హామీ ఇచ్చారు వ్యవసాయ కమిటీ అభివృద్ధికై తన సహాయశక్తుల ప్రయత్నం చేస్తానని నియోజకవర్గంలో మార్కెట్ ని మరింత అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కొత్త పనులు ఏలాంటివి ప్రారంభించలేదని. పట్టణం మధ్యలో మార్కెట్ కమిటీ ఉండడం మూలంగా షిఫ్టింగ్ ప్రాబ్లం అవుతుందని దీనిని పరిష్కరించాలని కోరారు అంతేకాకుండా సమస్యాత్మక ప్రాంతం బైంసా కాబట్టి మార్కెట్ కమిటీ వచ్చే రైతులకు కొంత మేర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఇలాంటి కొన్ని సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతే కాకుండా కల్లూరు గ్రామంలో నూతనంగా మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలని కోరారు

## సిఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి డిసెంబర్ 8(వాయిస్ టుడే): పాలకుర్తి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే , తెలంగాణ ప్రభుత్వ ఏర్పాట్లు లో భాగంగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి పాలకుర్తి నియోజకవర్గం మామిడాల యశస్విని రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ములుగు ఎమ్మెల్యే దళసరి సీతక్క కొండ సురేఖకు అభినందనలు ఆమె శుభాకాంక్షలు తెలియజేశారు .



## రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ

తొర్రూరు, డిసెంబర్ 8 (వాయిస్‌టుడే) విశ్రాంత ఉద్యోగుల సంఘం తొర్రూరు యూనిట్ అధ్యక్షుడు ఇట్టె సోమారెడ్డి జన్మదినం సందర్భంగా తొర్రూరు డివిజన్ కేంద్రంలో శుక్రవారం రిక్షా కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఇట్టె సోమారెడ్డి , సంఘం జిల్లా కార్యదర్శి వలబోజు సోమయ్య, కోశాధికారి చెన్నోజు విజయ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు మన్నూరు కోటయ్య, వీరభద్రం కార్యదర్శి ఎం డీ యాకూబ్, వంగపల్లి రాజలింగం ఉల్లి విశ్వనాధచారీ,మిర్యాల రంగారెడ్డి, మంద సోమిరెడ్డి, సంజీవరెడ్డి గారలు, రిక్షా కార్మికులు పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని కలిసిన అమీజ్



తొర్రూరు, డిసెంబర్ 8(వాయిస్ టుడే): ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని వారి వీరాభిమాని, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీజ్ దంపతులు శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి బోకే అందజేసి, శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అమీజ్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఓటమి ఎరగని నేతకు చుక్కలు చూపించి చిత్తుచిత్తుగా ఓడించి భారీ మెజార్టీతో గెలిచి 40 ఏళ్ల చరిత్ర తిరగరాసిన ఘనత యశస్విని ఝాన్సీ రెడ్డికే దక్కిందన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఎర్రబెల్లి నయ వంచనకు గురవుతున్న ప్రజలకు అండగా నిలిచేందుకు,యువతకు చైతన్యవంతం చేసే దిశగా పని చేసి చూపుతారన్నారు. పదవి లేనప్పుడే ప్రజలకు సేవ సేవ చేసే తత్వం ఝాన్సీ రాజేందర్ రెడ్డి వంశంలోనే ఉందని ఆయన అన్నారు. వీరిపై పాలకుర్తి ప్రజలు చూపించిన అభిమానం వెలకట్టలేనిదన్నారు.

# కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

**నిస్వార్థంగా,నిజాయితీగా, నిబద్ధతతో పని చేశా**

**వివిధ విభాగాల నుండి**

**కొన్ని వేల కోట్లు తీసుకొచ్చి హనుమకొండను ఆదర్శంగా తీర్చిదిద్దా**

**ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తూ గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్**



హనుమకొండ డిసెంబర్ 08(వాయిస్ టు డే ప్రతినిధి) బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఉద్యమ నేత కేసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, అప్పటి పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ప్రోద్బలంతో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్ వరకు ఏ పని అప్పజెప్పినా బాధ్యతాయుతంగా చేశానని అన్నారు. కార్పొరేటర్ గా పోటీ చేయమని ఆదేశిస్తే 37వ డివిజన్ నుండి కార్పొరేటర్ గా గెలిచానని, తదుపరి నగర అధ్యక్షుడిగా పని చేశానని అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడానని తెలిపారు. తెలంగాణ 2009 ఉద్యమ సమయంలో ఏకైక ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. 2009లో ఆనాటి ఉద్యమ సమయంలో తెలంగాణను సాధించడమే ధ్యేయంగా ఆర్నిశలు కృషి చేసానని, రాస్తారోకోలు, ధర్నాలు, అనేక నిరసన కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా ఉద్యమ సమయంలో పనిచేసిన ఉద్యమకారులకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. స్వరాష్ట్రం కోసం రాజీనామా చేసి గెలుపొందానని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014, 2018లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వస్తే అనేక పెండింగ్ లో ఉన్నటువంటి పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చినప్పటికిని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు నాయకులను గౌరవిస్తూ పనులు చేయించడం జరిగిందన్నారు. గుడిసె వాసుల కోసం వామపక్షాలతో కలిసి పోరాడానని తెలిపారు. వారిని పిలిచి గౌరవించి,సన్మానించడం జరిగిందని కూడా అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఉన్నవారికీ అనేక సంక్షేమ ఫలాలు దళిత బంధు, బీసీ బంధు, మైనారిటీ బందు ఇవే కాకుండా అనేకమంది లబ్ధిదారులకు చేయూతనిచ్చే విధంగా సంక్షేమ పథకాలను అందించానని తెలిపారు. నగరాభివృద్ధిని చేయడమే ధ్యేయంగా పెట్టుకొని,నిస్వార్థంగా, నిజాయితీగా, నిబద్ధతతో పనిచేశానన్నారు.

పదేళ్ల హయాంలో వివిధ విభాగాల నుండి అనేక నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. మున్సిపల్, టూరిజం,ఆర్ అండ్ బి,బిసి వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, రెవిన్యూ ఇలా చాలా రకాలుగా కొన్ని వేల కోట్లు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని అన్నారు. గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి అభివృద్ధిని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో చేశానని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేసినటువంటి కార్యకర్తలకు,బూతు కెప్టెన్లకు,హౌస్ కెప్టెన్లకు, డివిజన్ అధ్యక్షులకు, ఇన్చార్జిలకు, కార్పొరేటర్లకు, ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

తదనంతరం ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్ రెడ్డి కి ,మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కొండా సురేఖ, సీతక్కలకు, పశ్చిమ నియోజకవర్గంలో గెలిచిన నాయిని రాజేందర్ రెడ్డికి, ఎమ్మెల్యేలుగా గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ఎమ్మెల్యే దొంతి విజయోత్సవ ర్యాలీ





## ఇందిరమ్మ పాలనను తీసుకువచ్చిన ప్రజలందరికీ కృతజ్ఞతలు:దొంతి

నర్సంపేట (వాయిస్ టుడే) నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవ రెడ్డి విజయోత్సవ ర్యాలీ గిర్నిబావి నుండి ప్రారంభంకాగ నర్సంపేటలో అమరవీరుల స్తూపానికి పులమాలలువేసి నివాళులు అర్పించారు తదనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసినారు.తరువాత ఎంఎఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో మాట్లాడుతూ తనను ఇంత మెజారిటీతో గెలిపించిన నియోజక వర్గ ప్రజలందరికీ రుణపడి ఉంటాను నియోజక వర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తా పదేళ్ల బీఆర్ఎస్ గడిల పాలనను బద్దలు కొట్టి ప్రజలను విముక్తుల్ని చేస్తూ అఖండ మెజారిటీతో విజయం కల్పించిన మీకు కాంగ్రెస్ పార్టీ రుణపడి ఉంటుంది. దాదాపు 56 యేండ్ల తరువాత చేతి గుర్తు కాంగ్రెస్ పార్టీ జెండా నర్సంపేట గడ్డ మీద ఎగిరింది. మాట ఇచ్చాం అంటే మాట తప్పే అలవాటే లేదు ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ జన్మదినం సందర్భంగా రేపటి నుండే రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నాం. రేపటి నుండే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణా సౌకర్యం మరియు ఆరోగ్య శ్రీ పథకం కింద 10 లక్షల వరకు వర్తింపు గత పాలకుల కంటే నియోజకవర్గాన్ని మెరుగ్గా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లాంకెట్ల పంపిణీ

తొర్రూరు, డిసెంబర్ 8(వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ తరపున ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ చిరంజీవి సహకారంతో ధర్మాశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం చలితో వణికి పోతున్న పలువురికి బ్లాంకెట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధారావత్ విమల మాట్లాడుతూ రాజస్థాన్,గుజరాత్,మహారాష్ట్రల నుండి వచ్చిన వలస కూలీలు,రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని బ్రతుకుతెరువు కోసం గడ్డపారాలు, కత్తులు,కత్తిపీటలతో పాటు వివిధ సామాగ్రిను తయారు చేసుకుని అమ్ముకుంటూ చలితో వణుకుతూ జీవనం కొనసాగుతున్న వారిని చూసి తన హృదయం చలించిందని,వెంటనే తమ కుమారుడు డాక్టర్ చిరంజీవికి సమాచారం ఇవ్వడంతో స్పందించి సుమారు 30 బెడ్ సీట్లకు పైగా పంపించారని తెలిపారు.ప్రతి ఒక్కరికి సేవా భావం కలిగి ఉండాలని సూచించారు. దుప్పట్ల తో పాటు అల్పాహారాన్ని అందజేశారు. దళిత రత్న గుండాల నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ చిరంజీవి ధర్మా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి డివో డి. శంకర్,కాంగ్రెస్ యువనేత, ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విశ్వనాథ్,అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు

తొర్రూరు, డిసెంబర్ 08(వాయిస్ టుడే): రాష్ట్ర మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం హైదరాబాదులో బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకే అందించి, శాలువాతో సత్కరించారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎంజాయ్ సుధాకర్ మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి శ్రీధర్ బాబుకు కీలక మంత్రి పదవి అప్పగించడం, రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సీతారామయ్య, డాక్టర్ నగేష్, మధుసూదన్ రావు, కల్లూరి ప్రభాకర్, భాను శర్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ అడ్డా కూలీలే టార్గెట్

### నగలు, నగదు కోసమే హత్యలు.. గతంలో 5 మర్డర్ కేసుల్లో క్లీన్ చీట్



వికారాబాద్: మహిళా అడ్డా కూలీలే అతని టార్గెట్.. మాయమాటలు చెప్పి, నమ్మించి, హత్య చేసి, వారి ఒంటి మీద ఉన్న నగలు నగదును చోరీ చేయడమే అతడి నైజం. సైకో కిల్లర్, మిస్టరీ మర్డర్స్ సినిమాలని పోలి ఉన్న ఈ ఘటనతో వికారాబాద్ జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఒళ్ళు గగుర్పొడిచే ఈ ఘటనలో 7 మర్డర్ కేసుల్లో నిందితుడిగా ఉన్నప్పటికీ ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో ఇప్పటికే 5 మర్డర్ కేసులు వీగిపోయాయి. ఇతనిపై వికారాబాద్ పోలీసులు గతంలో రౌడీషీట్ సైతం ఓపెన్ చేశారు. ఒక మర్డర్ కేసులో అరెస్ట్ అయిన ని0దితుడు రెండేళ్లు జైల్లో కూడా ఉండి వచ్చాడు. జైలు నుండి బయటకు వచ్చిన రెండు నెలల్లోనే మరో మర్డర్ వెలుగులోకి వచ్చింది. ఇటీవల వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణం లో అదృశ్య మైన ఓ మహిళా అడ్డా కూలీ హత్యోదంతం తో అతన్ని పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. తాండూరు డిఎస్పి శేఖర్ గౌడ్, పట్టణ సీఐ రాజేందర్ రెడ్డిలు శు క్రవారం విలేకరులతో మాట్లాడారు. కర్ణాటక రాష్ట్రం గుల్బర్గా జిల్లా మద్కల్ గ్రామానికి చెందిన సర్వాభి (42) తన భర్తతో కలిసి తాండూర్ పట్టణంలోని ధన్గర్ గల్లీలో నివాసం ఉంటున్నది. ఆమె అడ్డా కూలీగా జీవనం సాగిస్తున్నది. ఈ క్రమంలోనే గత నెల 29వ తేదీన స్థానిక శాంతి మహల్ చౌరస్తా వద్ద గల అడ్డ మీదకు కూలీ పని కోసం సర్వాభి వచ్చింది. ఆ రోజు నుండి ఆమె కనబడకపోవడంతో డిసెంబరు 1వ తేదీన ఆమె భర్త మహమూద్ తాండూర్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

దీంతో పోలీసులు రంగంలోకి దిగి విచారణ ప్రారంభించారు. ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో లొకేషన్ సరిగా గుర్తించలేకపోయారు . అనంతరం పట్టణంలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను పరిశీలించారు. గత నెల 29వ తేదీ ఉదయం 11 గంటల సమయంలో ఓ వ్యక్తితో ఆమె ఇందిరా చౌక్ వైపునకు నడుచుకుంటూ వెళుతున్నట్లు గుర్తించారు. అతని వివరాలను ఇతర అడ్డా కూలీల వద్ద ఆరా తీయగా, పేరు మాల కిష్టప్ప (50), ధారూర్ మండలం అల్లిపూర్ గ్రామానికి చెందిన వాడని తెలియజేశారు. కిష్టప్ప కూడా కూలి పని చేస్తుండేవాడు . పోలీసులు అతన్ని గురువారం అరెస్టు చేసి తమదైన శైలిలో విచారించగా సర్వాబిని మాటల్లో పెట్టి, అంతారం దాటిన తర్వాత పని ఉందని చెప్పి, జహీరాబాద్ బస్సు ఎక్కించి తట్టేపల్లి అడవి రాగానే దిగామన్నారు. అక్కనుండి కాలినడకన అడవి లోకి నడుచుకుంటూ వెళ్ళామన్నారు. అదను చూసి ఆమె కొంగుతో మెడ చుట్టూ బిగించి హత్య చేసినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం ఆమె వద్ద ఉన్న సెల్ ఫోన్, రూ.1000 నగదు తో పాటు కాళ్ల పట్టీలు తీసుకొని అక్కడి నుండి వెళ్లిపోయినట్లు ఒప్పుకున్నాడు. పోలీసులు నిందితున్ని ఘటన జరిగిన ప్రాంతానికి తీసుకెళ్లారు. కుళ్ళిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం కు తరలించారు. మృతురాలి వద్ద చోరీ చేసిన నగదు వస్తువులు నిందితుని ఇంట్లో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాగా మాల కిష్టప్ప గత ఐదారేళ్లుగా పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు చెప్పారు. ఇతనిపై వికారాబాద్లో 3 కేసులు, దారూర్ లో 2 కేసులు, యాలాల్లో ఒక కేసు తోపాటు తాండూర్ పట్టణంలో తాజాగా మరో కేసు నమోదు అయ్యింది. ఈ హత్య కేసులన్నీ మహిళా కూలీలవే కావడం విశేషం. అయితే వీటిలో ఐదు కేసుల్లో ఎలాంటి సాక్ష్యాదారాలు లేకపోవడంతో కిష్టప్ప తప్పించుకోగలిగాడు. కాగా మరో కేసులో రెండేళ్ల పాటు జైలులో ఉండి, రెండు నెలల క్రితమే బయటికి వచ్చిన అతను తాజాగా తాండూరు పట్టణంలో మరో మర్డర్ చేయడం చర్చనీయాంశంగా మారింది . కేవలం మహిళ అడ్డా కూలీల ఒంటిపై ఉన్న నగలు, నగదు కోసమే వారిని నిర్మానుష్య ప్రదేశంలోకి తీసుకెళ్లి హత్య చేసి వాటిని తీసుకొని పరారవుతున్నట్లు తెలుస్తుంది. అయితే ఇది సైకో చర్యగా పోలీసులు భావిస్తున్నారు. అయితే ఇప్పటికే జిల్లాలో మిస్టరీగా మిగిలి ఉన్న కేసులకు ఇతనికి ఏమైనా సంబంధం ఉందా అనే విషయంపై విచారణ చేస్తున్నామన్నారు. నిందితున్ని కోర్టుకు తరలించనున్నట్లు డి.ఎస్.పి చెప్పారు. నిందితునిపై పీడీ యాక్ట్ నమోదు చేసినట్లు ఆయన చెప్పారు. నిందితునికి భార్య, పిల్లలు ఉన్నారు. సైకో కిల్లర్ మిస్టరీ కేసును చేదించడంలో కృషిచేసిన తాండూర్ పట్టణ సిఐ రాజేందర్రెడ్డి, అతని సిబ్బందిని అభినందిస్తున్నట్లు డి.ఎస్.పి చెప్పారు



## వైభవంగా నర్సంపేటలో అయ్యప్ప స్వామి పల్లివేట మహొత్సవం

నర్సంపేట(వాయిస్ టుడే) శ్రీ శ్రీ ధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నర్సంపేట నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో , సుఖ సంతోషాలతో ఉండాలని క్షేత్ర బలి,ఉత్సవ బలి, పల్లివేట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు డా:గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో %ాణజమీా% ఛైర్మన్ గుగులోతు రామ స్వామి , రాయిడి రవీందర్ రెడ్డి , మున్సిపల్ చైర్మన్ గుంటి రజినీ కిషన్ , పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ ,9వ వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ , శానబోయిన రాజ్ కుమార్ , పట్టణ ముఖ్య నాయకులు, వివిధ వార్డు అధ్యక్షులు, అయ్యప్ప స్వామి భక్తులు, పెద్దలు, అన్న తమ్ములు, అక్క చెల్లెళ్ళు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మిచౌంగ్ తుపాను వలన నష్టపోయిన రైతులకు ఎకరాకు 1,00,000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

### బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డీవో గారికి వినతి పత్రం



ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మ, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ త్రినాధ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రం రాజు బెహరా, జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన వెంకన్న, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి

### మహిళల రక్షణ కొరకే షీ టీం ,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు


### సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగా రెడ్డి

జగిత్యాల: విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగా రెడ్డి అన్నారు.జిల్లా ఎస్పీ సంత్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం పొలస అగ్రికల్చర్ కళాశాలలో 'యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ,వుమన్ సేఫ్టీ, సైబర్ క్రైమ్,షీ టీం అనే అంశం పై సదస్సు నిర్వహించారు... ఈ సందర్భంగా డిఎస్పీ రంగారెడ్డి మాట్లాడుతూ మహిళలు,చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు... .మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత, ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు, యువతులు, మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు. షీ టీమ్స్ నిర్వహణ, విద్యార్థినులపై వేధింపులు, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేశామని, కొంత మందిపై కేసులు నమోదు చేస్తూ, మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కోన్సిలింగ్ నిర్వహించామని అన్నారు. మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని , ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది

### ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి...

### ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం...



చిగురుమామిడి (వాయిస్ టుడే): ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వాషింగ్ టన్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సుమారు లక్షా నాలుగు వేల రూపాయల విలువ గల ఫ్రిడ్జ్ ను బహుకరించారు.ఈ సందర్భంగా ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డితో కలిసి,సంస్థ నిర్వాహకుడు పన్యాల రాజశేఖర్ రెడ్డి ఫ్రిడ్జ్ ను పాఠశాల బృందానికి,విద్యార్థులకు అందించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకునే ప్రయత్నంలో స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని వారి బృందాన్ని అభినందించారు.విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు ప్రోత్సహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్,ప్రధానోపాధ్యాయులు దోమ లింగారెడ్డి, రిటైర్డ్ టీచర్ పన్యాల భూపతిరెడ్డి, పన్యాల మహేందర్ రెడ్డి,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ మరియు సిమ్మింగ్‌లో దూసుకెళ్తున్న నోయల్ విన్సెంట్



KTPS శిక్షణ కేంద్రంలో ADEగా పనిచేస్తున్న పెంబుల.మమత, ఉదయ్ ల కుమారుడు నోయల్ ఖమ్మంలో జరిగిన 67వ నేషనల్ స్కూల్ గేమ్స్ అండర్ 15 బ్యాడ్మింటన్ విభాగంలో రాష్ట్రం నుంచి ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయికి పోటీలకు ఎంపిక అవ్వడం జరిగింది. అలాగే సికింద్రాబాద్‌లో జరిగిన సౌత్ జోన్ స్విమ్మింగ్ పోటీలో కూడా సిల్వర్ మెడల్ సాధించి బెంగళూరులో జరిగే జాతీయ స్థాయి సిమ్మింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. స్థానికంగా శ్రీవిధ్య స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్నడు.గత 4 సంవత్సరాల నుండి ఈ పోటీల్లో రాణించడం జరిగింది.జాతీయ స్థాయికి ఎంపికైన నోయాల్‌ను KTPS 5 మరియు 6 స్టేజ్ ల చీఫ్ ఇంజనీర్ ప్రభాకర్ అభినందించడం జరిగింది. తమ కుమారున్ని తీర్చిదిద్దిన కోచులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు.





వాయిస్ టుడే
హైదరాబాద్
శనివారం, 9 డిసెంబరు, 2023

## ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా...

# అన్ని రైళ్లను నిలుపుదల చేయాలి

- నాందేడ్, పద్మావతి,చార్మినార్ ఎక్స్ప్రెస్,లాంటి రైల్ లను ఆపేందుకు చర్యలు తీసుకోవాలి
- మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్






భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి): దక్షణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ రైల్వే యూజర్స్ (డి ఆర్ యు సి సి) 169 సభ్యులతో శుక్రవారం హైదరాబాద్ నగరంలోని డివిజనల్ రైల్వే మేనేజర్ కార్యాలయంలో జరిగిన సమావేశ మందిరంలో సికింద్రాబాద్ డివిజన్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ ని కలిసి భువనగిరి రైల్వేస్టేషన్ మీదుగా ప్రయాణించే ప్యాసింజర్ సర్వీసుల మెరుగుదలకు సంబంధించిన పలు అంశాలపై భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గొని సమావేశంలో చర్చించారు. భువనగిరి నుండి హైదరాబాద్ ప్రయాణీకుల ఇబ్బందుల మేరకు రోజువారి ప్రయాణీకుల సమస్యలు తెలియచేసినట్లు ఆయన తెలిపారు. భువనగిరి రైల్వేస్టేషన్ లో కొన్ని రైళ్లు ఆపటం వల్ల భువనగిరి ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. అలాగే భువనగిరి నుండి సికింద్రాబాద్ తిరుగు ప్రయాణం ప్రకారం భువనగిరి లో నాందేడ్ ఎక్స్‌ప్రెస్,చార్మినార్ ఎక్స్‌ప్రెస్, పద్మావతి ఎక్స్‌ప్రెస్ తదితర ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేసినట్లయితే ప్రయాణీకుల సమస్య తీరుతుందని వినతిపత్రం ద్వార కోరటంతో, రైల్వే ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, సికింద్రాబాద్ డివిజన్ అభివృద్ధి, రైలు వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని మేనేజర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. సికింద్రాబాద్ డిఆర్ఎమ్ భరతేష్ కుమార్ జైన్,ఇంకా రైల్వేఉన్నతఅధికారులు భువనిగిరి ప్రజలకి త్రిబెల్ లైన్ ఘట్కేసర్ నుండి ఖాజీపేట వరకు మంజూరైంది,త్వరలోనే ఎం ఎం టి ఎస్ యాదాద్రి వరకు స్టార్ట్ చేస్తామని,సీనియర్ సిటిజన్ కు ఇబ్బందులు లేకుండా లిఫ్ట్,ఫుట్ ఫాత్ ఏర్పాటు చేయాలని కోరగా డి.ఆర్.ఎం కచ్చితంగా సభ్యులు సూచన మేరకు ప్రతిపాదనలు సిద్ధంచేసి మంజూరు చేస్తామని చెప్పారు. డి ఆర్ యు సి సి మెంబెర్స్ రైల్వే కమ్యూటర్స్ నుండి శివప్రసాద్,డి ఆర్ యు సి సి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా సైనిక్ స్కూల్లో ప్రవేశానికి దరఖాస్తులు : జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే డిసెంబర్8 : 2024- 25 విద్యా సంవత్సరంలో ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లో ప్రవేశానికి విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. పాఠశాలలో చదివిన బాల, బాలికలకు నేషనల్ డిఫెన్స్ అకాడమీ, ఇండియన్ నేవీ అకాడమీ లలో చేరువిధంగా శిక్షణ ఇస్తారని చెప్పారు. ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ లలో ఇంగ్లీష్ మీడియం మరియు సిబిఎస్ సిలబస్ నందు 6వ తరగతి, 9వ తరగతిలో చేరు విద్యార్థులకు ప్రవేశ పరీక్ష జనవరి 21, 2024 ఆదివారం నిర్వహించ నున్నట్లు ఆమె తెలిపారు.

సైనిక స్కూల్ విజయనగరం జిల్లా (ఆంధ్రప్రదేశ్ )నందు ఆరవ తరగతిలో చేరబోవు విద్యార్థులకు తేదీ 31-3 -2024 నాటికి 10-12 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని, ఖాళీలను అనుసరించి సీట్లు కేటాయిస్తారని ఆమె తెలిపారు. 9వ తరగతిలో చేరు బాల బాలికలు, 31-03-2024 నాటికి 13-15 సంవత్సరాలలోపు వయసు కలిగి, ఎనిమిదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలన్నారు.

ఈ ప్రవేశ పరీక్ష ఫీజు జనరల్ విద్యార్థులు 650 రూపాయలు, ఎస్సీ / ఎస్టీ విద్యార్థులు 500 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించాలని తెలిపారు. దరఖాస్తులు మరియు ఫీజు ఆన్లైన్ ద్వారా సమర్పించుటకు చివరి తేదీ 16-12-2023 అని తెలిపారు.

## మంత్రులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా నాయకులు మొండితోక సుధాకర్



మధిర డిసెంబర్ 8 ఫస్ట్ టుడే న్యూస్ : హైదరాబాదులోఖమ్మం జిల్లా మంత్రులను మర్యాదపూర్వంగా కలిసిన జిల్లా నాయకులు మొండితోక సుధాకర్ రావు.

## పార్టీ సభ్యత్వం కార్యకర్తకు అండ

### మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ నియోజకవర్గం, డిసెంబర్8, వాయిస్ టుడే: సిర్గాపూర్ మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన BRS పార్టీ కార్యకర్త అరే రాజు రోడ్డు ప్రమాదంలో మరణించినందున వారి కుటుంబానికి పార్టీ సభ్యత్వం ద్వారా 2 లక్షల రూపాయల చెక్కును అందించిన మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఉన్నారు.

## ఉద్యమకారుల పై కేసులు వెత్తి వేత



(వాయిస్ టుడే ప్రతినిధి) హుజుర్ నగర్ : నాడు తెలంగాణ కోసం అనేక కేసులు సైతం ఎదుర్కొన్న ఉద్యమకారులందరికి ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి చల్లని మనసుతో కేసులు వెత్తి వేత ఉద్యమకారుల పట్ల చూపిస్తున్న ప్రేమ అభిమానలకు తెలంగాణ సమాజంలో సువర్ణ అక్షరాలతో లిఖించబడతారని ఉద్యమకారులు హుజూర్ నగర్ అడ్డ రోడ్ వద్ద స్వీట్లు పంచుకొని సంతోషం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు KLN రావు యడ్ల విజయ్. MD లతీఫ్, దుండిగల నారాయణ. శీలం వీరయ్య. చిలక రాజు సైదులు. దగ్గుపాటి బాబురావు. మార్క్స్. పాల్గొన్నారు.

## మొండితోక సుధాకర్ ఆధ్వర్యంలో

# అంబేద్కర్ కి పాలాభిషేకం



మధిర డిసెంబర్ 8 వాయిస్ టుడే ప్రతినిధి : మధిర శాసనసభ్యుడు మల్లు భట్టి విక్రమార్క కి రాజ్యాంగబద్ధమైన సుస్థిరమైన స్థానం కల్పించిన ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ కమిటీకి ఉప ముఖ్యమంత్రి పదవి మరియు రెవెన్యూ శాఖ మంత్రిగా రాజ్యాంగబద్ధమైన పదవిని పొందిన దళితుల ఉపయోగకరమైన విశిష్టత అయిన పదవిని అదిహోరించిన మరియు మంత్రిగా ఖమ్మం జిల్లాకి ఈ ముగ్గురు చరిత్రలోనే మరియు మన తెలంగాణ చరిత్రలో విశిష్టమైన స్థానం పొంది జిల్లా అభివృద్ధికి మరియు తెలంగాణ రాష్ట్రానికి మరియు దేశానికి ఆదర్శప్రాయంగా ఈ ముగ్గురు మంత్రులు నిలవాలని మనసవాచా కోరుకుంటూ దళిత బిడ్డలు ఈరోజున అంబేద్కర్ విగ్రహం దగ్గర పాలాభిషేకం చేసి పూలతో సత్కరించి అత్యంత క్రమబద్ధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేసి అందరికి కూడా మధిర మరియు ఖమ్మం జిల్లా ప్రజలకు ఎప్పుడు రుణపడి ఉంటామని మీ దళిత.. ఈ కార్యక్రమంలో11వ వార్డు డివిజన్ అధ్యక్షుడు మోదుగు బాబురావు 12వ డివిజన్ అధ్యక్షుడు గద్దల విజయ్ చటారిప్రసాద్ చిలక రాజేందర్ గట్టి గుండె క్రాంతి పల్లె పోగు బుజ్జిబాబు కట్టుకూరి రఘు నన్నెపోగు శీను గద్దలరాకేష్ గడ్డం ప్రశాంత్ మరియు కాంగ్రెస్ నాయకులు యూత్ పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు చేపట్టాలి : జెడ్పి చైర్ పర్సన్ శోభ రాజు




కామారెడ్డి బ్యూరో డిసెంబర్8 వాయిస్ టుడే : ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులు చేపట్టాలని జెడ్పి చైర్ పర్సన్ శోభ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం చైర్ పర్సన్ శోభ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ శోభ మాట్లాడారు. బీబీపేట, కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి, నస్రుల్లాబాద్ మండలం సంఘెం, సదాశివ నగర్ మండలం తిమ్మాజివాడి, బిక్కనూరు మండలం తిప్పాపూర్ ఇంగ్లీష్ మీడియం ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను ఉన్నత పాఠశాలలు మార్చడానికి జెడ్పి పాలకవర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. ఎనిమిదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు పెంచుటకు సభ్యులు అంగీకారం తెలిపినట్లు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో 30 గ్రామపంచాయతీ కొత్త భవనాలు నిర్మించడానికి సభ్యులు అంగీకరించారని తెలిపారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. ఉపాధి హామీ పథకం, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల పై సమీక్ష నిర్వహించారు. సమావేశంలో జెడ్పి సీఈవో సాయ గౌడ్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట



శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతలు కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ శాసనసభ్యులు దన్ పాల్ సూర్యనారాయణ ఇందూరు జిల్లాకు ఈరోజు ఉదయం 11 గంటలకు వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ దళ్ ఇందూర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.ఈ కార్యక్రమం లో పిట్ల కృష్ణ మహారాజ్ హిందూ బంధువులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి పుష్పగుచం అందించిన అభిమానులు



తడ్కల్ : మండల్ ఘనపూర్ గ్రామావాసులు MLA ని కలవడానికి విచ్చేసారు. MLA పట్లోలా సంజీవ్ రెడ్డి CM ప్రమాణశ్రీకారం కార్యక్రమం లో పాల్గొని నారాయణఖేడ్ చేరుకున్నారు. MLA సంజీవ్ రెడ్డి ని కలిశి శాలువాతో సత్కరించి, పుష్పగుచం అందిచి, శుభాకాంక్షలు తెలిపిన ఘనపూర్ సర్పంచ్ రమేష్, పండరి నాయక్, ఆకుల రాములు, దామని సాయి, దామని లాలు, నర్సింలు మరియు కాంగ్రెస్ అభిమానులు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈ సారి కూడా యోగ సాధన శిబిరం



తడ్కల్ : మల్లయ్యగిరి ఆశ్రమం పిఠాధిపతి మరియు మహాతపస్వి పూజ్య శ్రీ డా. బసవలింగ అవద్దూత గారి దివ్య సన్నిధిల్లో యోగ సాధన శిబిరం తేదీ 10/12/2023 ప్రారంభం కానుద్ధి స్వామి బసవలింగ అవద్దుతా గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా యోగ శిబిరం నిర్వాహహిచున్నాము కావున ప్రతి సంవత్సరం లాగే తెలంగాణ కర్ణాటక మహారాష్ట్ర నుంచి భక్తులు అధికసంఖ్యలో రానున్నారు ఇంకా ఎవరయినా యోగ శిబిరంలో పాల్గొనాలనుకుంటే వీరిని సంప్రదించండి సతీష్ పాటిల్ 6305290187 లోకేష్ పాటిల్ 9701476573 యోగ స్థలం : పూజ్య శ్రీ డా .బసవలింగ అవద్దుత ఆశ్రమం మల్లయ్యగిరి గ్రామం. కుప్పానగర్-చిల్లపల్లి, మం. ఝూరసంగం, జి. సంగారెడ్డి.

## అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే చేపట్టాలి

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- హౌసింగ్ బోర్డ్ లోని 10,26వ వార్డులో ని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారి రోడ్డుపై నీరు ప్రవహిస్తుందని,వెంటనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని కోరారు. శుక్రవారం రోజు ఉదయం వార్డు పర్యటనలో భాగంగా టిటిడి కళ్యాణ మండపం మెయిన్ రోడ్ నుండి డ్రైనేజీ లీకై, గత పది రోజులుగా మురుగునీరు ప్రవహిస్తుండడంతో ప్రజల ఇబ్బందులను వార్డు పర్యటన భాగంగా మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి కి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. టిటిడి కళ్యాణ మండపం మెయిన్ రోడ్ నుంచి కొత్త పైప్ లైన్ ను వెంటనే వేయాలని ఆయన కోరారు. అందుకు మున్సిపల్ కమిషనర్ వెంటనే స్పందించి కొత్త పైప్ లైన్ ను వెంటనే వేస్తామని,నేడు లేదా రేపు పనులను ప్రారంభిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కాంట్రాక్టర్ హరినాధుని పిలిపించి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు. వార్డు పర్యటనలో సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు వార్డు ప్రజలు శేఖర్, ఎండీ అమనత్,రత్న రాజశేఖర్ మున్సిపల్ సిబ్బంది నర్సింగ్,శంకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం



దిల్లీ: దేశంలో ఉల్లి ధరలు మళ్లీ మండిపోతున్నాయి. చాలా రాష్ట్రాల్లో కిలో ఉల్లి కనీస ధర రూ.50 పైనే పలుకుతోంది. దీంతో వీటి ధరల కట్టడికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ తాజాగా నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశీయంగా ఉల్లి అందుబాటులో ఉంచడంతో పాటు ధరలు అదుపు చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం (డిసెంబరు 8) నుంచే ఈ నిషేధం అమల్లోకి వస్తున్నట్లు తెలిపింది. అయితే, ఇందులో కొన్ని మినహాయింపులు కల్పించింది. ఈ నోటిఫికేషన్‌కు ముందే ఓడల్లో లోడ్ అయిన ఉల్లిని, ఇప్పటికే కస్టమ్స్‌కు అప్పగించిన ఉల్లి లోడ్‌ను ఎగుమతి చేసుకోవచ్చని DGFT వెల్లడించింది. అయితే, ఇతర దేశాల అభ్యర్థనల మేరకు భారత ప్రభుత్వం అనుమతిస్తే.. ఆయా దేశాలకు ఉల్లి ఎగుమతులు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. దేశీయ మార్కెట్లలో ఉల్లి ధరలను అదుపు చేసేందుకు ఇటీవల కేంద్రం పలుమార్లు ఎగుమతుల పాలసీని సవరించిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఆగస్టులో ఉల్లి ఎగుమతులపై 40శాతం కస్టమ్స్ సుంకాన్ని విధించింది. ఆ తర్వాత అక్టోబరులో దాన్ని సవరిస్తూ.. ఉల్లికి కనీస ఎగుమతి ధరను 800 డాలర్లుగా నిర్ణయించింది. తాజాగా ఎగుమతులపై నిషేధం అమల్లోకి తెచ్చింది.



# టెక్ ప్రపంచంలో సంచలనం.. ఈ యేటి మేటి సీఈవో ఈయనే..

టెక్ ప్రపంచంలో సంచలనం సృష్టించిన చాట్‌జీపీటీ కంపెనీ ఓపెన్‌ఏఐ సీఈవో సామ్ ఆల్ట్‌మన్ ప్రఖ్యాత టైమ్ మ్యాగజైన్ 'సీఈవో ఆఫ్ ది ఇయర్-2023'గా ఎంపికయ్యారు. ఆల్ట్‌మాన్ టెక్ పరిశ్రమకు చేసిన సేవలకు గాను అవార్డు పొందారు.

### 5 రోజుల్లోనే మిలియన్ యూజర్లు

2022 నవంబర్ లో ప్రారంభమైన చాట్‌జీపీటీ 5 రోజుల్లోనే మిలియన్ మంది యూజర్లను సంపాదించకుందని టైమ్ మ్యాగజైన్ పేర్కొంది. చాట్‌జీపీటీకి ప్రస్తుతం 100 మిలియన్ల మంది యూజర్లు ఉన్నారు. ఈ బెంచ్‌మార్క్‌ను చేరుకోవడానికి ఫేస్‌బుక్‌కు 4.5 సంవత్సరాలు పట్టింది. 2022లో 28 మిలియన్ల డాలర్ల ఆదాయాన్ని నివేదించిన ఓపెన్‌ఏఐ 2023లో నెలకు 100 మిలియన్ డాలర్ల ఆదాయానికి చేరుకుంది. ఓ వైపు చాలా టెక్ కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తూ పింక్ స్లిప్‌లు ఇస్తున్న సమయంలో ఓపెన్‌ఏఐ మాత్రం నియామకాలు చేపట్టడం విశేషం. చాట్‌జీపీటీ భారీ విజయం తర్వాత ఈ ఏడాది మార్చిలో జీపీటీ-4ను ఓపెన్‌ఏఐ తీసుకొచ్చింది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై ఓ వైపు యూఎస్ సెనేట్‌లో చర్చలు జరుగుతున్న సమయంలో ఆల్ట్‌మన్ భారత్, ఇజ్రాయెల్, జపాన్, దక్షిణ కొరియా వంటి దేశాలకు వెళ్లి ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ప్రాముఖ్యత గురించి ప్రపంచ దేశాలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.

### మళ్లీ సీఈవోగా..

బోర్డు సభ్యులతో విభేదాల కారణంగా ఆల్ట్‌మన్ ఓపెన్ ఏఐ కంపెనీ నుంచి వైదొలిగారు. గత నవంబర్ 17న బోర్డు ఆల్ట్‌మాన్‌ను కంపెనీ నుంచి తొలగించింది. ఈ ఘటన జరిగిన వెంటనే మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ఆల్ట్‌మన్‌కు అండగా నిలిచారు. మైక్రోసాఫ్ట్‌లో అవకాశం ఇచ్చేందుకు ముందుకొచ్చారు. అయితే 5 రోజుల నాటకీయ పరిణామాల అనంతరం ఆయన మళ్లీ కంపెనీ సీఈవోగా నియమితులయ్యారు.




# 13న ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ.. ధరల శ్రేణి రూ.469-493


దిల్లీ: గృహ రుణాలు అందించే ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ డిసెంబర్ 13న ప్రారంభం కానుంది. డిసెంబర్ 15 వరకు షేర్లకు బిడ్లు దాఖలు చేయొచ్చు. ఐపీఓ షేరు ధరల శ్రేణిని రూ.469-493గా నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద మొత్తం రూ.1,200 కోట్లు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది.

ఈ ఐపీఓ లో రూ.800 కోట్ల విలువ చేసే కొత్త షేర్లను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ జారీ చేయనుంది. మరో రూ.400 కోట్ల విలువ చేసే షేర్లను 'ఆఫర్ ఫర్ సేల్' కింద అందుబాటులో ఉంచుతున్నారు. క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, మ్యాడిసన్ ఇండియా ఆపర్చునిటీస్-IV, నెక్సస్ వెంచర్స్ III లిమిటెడ్, నెక్సస్ ఆపర్చునిటీ ఫండ్ II లిమిటెడ్, ఎంఐఓ స్టారాక్ ప్రమోటర్లు తమ షేర్లను ఆఫర్ ఫర్ సేల్‌లో విక్రయిస్తున్నారు.

ఈ ఐపీఓ ద్వారా సమకూరిన నిధులను ఇండియా షెల్టర్ ఫైనాన్స్ తమ భవిష్యత్ మూలధన అవసరాలు, సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం వినియోగించనుంది. తాజా పబ్లిక్ ఇష్యూలో అందుబాటులో ఉన్న షేర్లలో సగం వరకు అర్హతగల సంస్థాగత కొనుగోలుదారులకు, 35 శాతం రిటైల్ మదుపర్లకు, 15 శాతం సంస్థాగతేతర మదుపర్లకు కేటాయించారు. ఇన్వెస్టర్లు గరిష్ఠంగా 30 షేర్లకు (ఒక లాట్) బిడ్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఈ లెక్కన గరిష్ఠ ధర వద్ద రూ.14,790 పెట్టుబడిగా పెట్టాలి.

వెస్ట్‌బ్రిడ్జ్ క్యాపిటల్, నెక్సస్ వెంచర్ పార్ట్‌నర్స్ మద్దతు ఉన్న ఇండియా షెల్టర్ ఫైనాన్స్.. రిటైల్ గృహ రుణాలు జారీ చేస్తుంటుంది. ఈ కంపెనీకి బలమైన టెక్నాలజీ మౌలిక వసతులు, విస్తృత పంపిణీ నెట్‌వర్క్ ఉంది. స్వయం ఉపాధి కస్టమర్లే లక్ష్యంగా ఇది సేవలందిస్తోంది. అల్ప, మధ్యాదాయ వర్గాల్లో తొలిసారి గృహ రుణం తీసుకుంటున్న వారిపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. టైర్-II, టైర్-III పట్టణాల్లో ప్రధానంగా ఈ కంపెనీ కార్యకలాపాలు విస్తరించాయి. ఐసీఐసీఐ సెక్యూరిటీస్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కంపెనీ, యాంబిట్ ఈ ఐపీఓకి బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# ఐదోసారీ వడ్డీరేట్లు యథాతథం.. వృద్ధిరేటు అంచనాల పెంపు




ముంబయి: కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు 'భారతీయ రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు. దీంతో రెపోరేటు 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగనుంది. కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది ఐదోసారి. బుధవారం ప్రారంభమైన ఆర్‌బీఐ ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను శక్తికాంత దాస్ శుక్రవారం ప్రకటించారు.

### గవర్నర్ ప్రసంగంలోని కీలకాంశాలు..

భారత ఆర్థిక వ్యవస్థ బలంగా పుంజుకుంటోంది. దేశ ఆర్థిక వ్యవస్థ పునాదులు పటిష్ఠంగా ఉన్నాయని శక్తికాంత దాస్ తెలిపారు.

2023-24 ఆర్థిక సంవత్సరం రిటైల్ ద్రవ్యోల్బణం 5.4 శాతంగా ఉండొచ్చని ఆర్‌బీఐ అంచనా వేసింది. 2023-24 మూడో త్రైమాసికంలో ఇది 5.6 శాతంగా, నాలుగో త్రైమాసికంలో 5.2 శాతం ఉండొచ్చని తెలిపింది. లక్ష్యిత పరిధి అయిన నాలుగు శాతానికి ఇంకా చేరుకోవాల్సి ఉందని పేర్కొంది.

2023-24లో దేశ జీడీపీ వృద్ధిరేటు అంచనాలను 6.5 శాతం నుంచి 7 శాతానికి ఆర్‌బీఐ పెంచింది. మూడో త్రైమాసికంలో ఇది 6.5 శాతంగా, నాలుగో త్రైమాసికంలో 6 శాతంగా ఉండొచ్చని తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరం తొలి మూడు త్రైమాసికాల్లో వృద్ధి రేటు వరుసగా 6.7 శాతం, 6.5 శాతం, 6.4 శాతంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది.

వర్ధమాన ఆర్థిక వ్యవస్థల కరెన్సీలతో పోలిస్తే రూపాయి విలువలో ఒడుదొడుకులు చాలా తక్కువగా ఉన్నాయని దాస్ తెలిపారు.

2023 డిసెంబర్ 1 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 604 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

డిజిటల్ రుణాల్లో మరింత పారదర్శకత తెచ్చేలా రుణ ఉత్పత్తులను అందించే వెబ్ అగ్రిగేటర్ల కోసం ఆర్‌బీఐ మార్గదర్శకాలను రూపొందించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు.

ఆస్పత్రులు, విద్యా సంస్థలకు %ఖ×% చెల్లింపుల పరిమితిని ఆర్‌బీఐ రూ.1 లక్ష నుండి రూ.5 లక్షలకు పెంచింది. రికరింగ్ చెల్లింపుల ఇ-మ్యాండేట్ పరిమితిని రూ.15 వేల నుంచి రూ.1 లక్షకు పెంచాలని ఆర్‌బీఐ నిర్ణయించింది.

## ఆర్‌బీఐ కీలక నిర్ణయం..

# ఆటో డెబిట్, ఆ యూపీఐ చెల్లింపుల పరిమితి పెంపు

ముంబయి: ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన నిర్ణయాల్లో భాగంగా ఆర్‌బీఐ శుక్రవారం రెండు కీలక ప్రకటనలు చేసింది. ఆస్పత్రులు, విద్యాసంస్థలకు యూపీఐ ద్వారా చేసే చెల్లింపుల పరిమితిని, రికరింగ్ చెల్లింపుల కోసం ఇచ్చే ఇ-మ్యాండేట్ మొత్తాన్ని పెంచింది. ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం ఈ విషయాలను వెల్లడించారు.




ప్రస్తుతం ఆస్పత్రులు, విద్యాసంస్థలకు యూపీఐ ద్వారా ఒకసారి రూ.1 లక్ష వరకు చెల్లించేందుకు అనుమతి ఉంది. తాజాగా దీన్ని రూ.5 లక్షలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ఫలితంగా ఆయా చోట్ల యూపీఐ ద్వారా భారీ మొత్తం చెల్లించే వెసులుబాటు వినియోగదారులకు లభించింది.

రికరింగ్ చెల్లింపుల కోసం ఇచ్చే ఇ-మ్యాండేట్ పరిమితిని ప్రస్తుతం ఉన్న రూ.15 వేల నుంచి తాజాగా ఆర్‌బీఐ రూ.1 లక్షకు పెంచింది. ఇప్పటి వరకు ఆటో డెబిట్ లావాదేవీ విలువ రూ.15 వేలు దాటినట్లయితే.. 'అడిషనల్ ఫ్యాక్టర్ ఆఫ్ అథెంటికేషన్' కింద కస్టమర్లు ప్రత్యేకంగా అనుమతి ఇవ్వాలి. తాజా నిర్ణయంతో రూ.1 లక్ష వరకు ఎలాంటి అదనపు అథెంటికేషన్ అవసరం లేదు. ఫలితంగా క్రమం తప్పకుండా చేసే మ్యూచువల్ ఫండ్ సబ్‌స్క్రిప్షన్, బీమా ప్రీమియం, క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపులకు ప్రత్యేకంగా అనుమతి ఇవ్వాల్సిన పని ఉండదు.

### ఉల్లి ఎగుమతులపై కేంద్రం నిషేధం..

ఫిన్‌టెక్ రంగానికి మరింత సహకారం అందించడం కోసం 'ఫిన్‌టెక్ రిపాజిటరీ'ని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించింది. ఈ రంగంలోని అభివృద్ధిని పర్యవేక్షించేందుకు ఇది ఉపయుక్తంగా ఉంటుందని తెలిపింది. 2024 ఏప్రిల్ లేదా అంతకంటే ముందే దీన్ని ఆర్‌బీఐ ఇన్నోవేషన్ హబ్ అందుబాటులోకి తీసుకొస్తుందని పేర్కొంది. ఈ రిపాజిటరీకి అవసరమైన సమాచారాన్ని స్వచ్ఛందంగా ఇచ్చేలా ఫిన్‌టెక్‌లను ప్రోత్సహిస్తామని చెప్పింది. దేశంలోని బ్యాంకులు, బ్యాంకింగేతర సంస్థలు ఫిన్‌టెక్‌లతో భాగస్వామ్యం కుదుర్చుకుంటున్న నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుంది.

మరోవైపు ఆర్థిక రంగం కోసం దేశంలో 'క్లౌడ్ ఫెసిలిటీ'ని ఏర్పాటు చేసే అంశాన్నీ ఆర్‌బీఐ పరిశీలిస్తోందని శక్తికాంత దాస్ వెల్లడించారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు పెద్ద ఎత్తున డేటాను నిర్వహిస్తున్నాయన్నారు. ఇందుకోసం క్లౌడ్ ఫెసిలిటీలను వాడుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సరికొత్త వసతులను అందుబాటులోకి తెచ్చే యోచనలో ఆర్‌బీఐ ఉందన్నారు.

కీలక వడ్డీరేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ఆర్‌బీఐ నేడు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో రెపోరేటు 6.5 శాతం వద్ద స్థిరంగా కొనసాగనుంది. కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయకపోవడం ఇది వరుసగా ఐదోసారి.

# మరో ఐఫోన్ల ప్లాంట్‌కు టాటాలు రెడీ.. 50 వేల మందికి ఉపాధి!

ఐఫోన్ల తయారీకి విస్ట్రాన్ ప్లాంట్‌ను కొనుగోలు చేసిన టాటా గ్రూప్ ఇప్పుడు మరో ప్లాంట్ నెలకొల్పేందుకు సిద్ధమవుతోంది. కర్ణాటకలోని ఈ ప్లాంట్ కొనుగోలు ద్వారా ఐఫోన్లు తయారుచేసే తొలి భారత కంపెనీగా అవతరించిన టాటా గ్రూప్.. దేశంలోనే అతిపెద్ద ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తోంది. భారత్‌లో తన వ్యాపారాన్ని మరింత విస్తరించాలన్న యాపిల్ లక్ష్యానికి అనుగుణంగా టాటా గ్రూప్ ఈ అడుగులు వేస్తోంది. తమిళనాడులోని హొసూరులో ప్రతిపాదిత కొత్త ఫ్యాక్టరీ నెలకొల్పాలని భావిస్తున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు వెల్లడించారు.




రెండేళ్లలోపే కొత్త ప్లాంట్ ఏర్పాటు చేయాలని టాటా గ్రూప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కర్ణాటకలో ఉన్న ప్లాంట్ కంటే పెద్ద ప్లాంట్‌ను నెలకొల్పి, తద్వారా సుమారు 50 వేల మందికి ఉపాధి కల్పించాలని టాటా గ్రూప్ లక్ష్యంగా పెట్టుకుందని సమాచారం. ఇందులో 20 అసెంబ్లీ లైన్స్ ఉంటాయని తెలుస్తోంది. 12-18 నెలల్లోపే కొత్త ప్లాంట్‌లో కార్యకలాపాలు ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిసింది. చైనా నుంచి తన అసెంబ్లింగ్, విడిభాగాల తయారీని ఇతర దేశాలకు విస్తరించాలని భావిస్తున్న యాపిల్.. ఇందుకోసం భారత్, థాయ్‌లాండ్, మలేసియా దేశాల్లో ఉన్న భాగస్వాములతో కలిసి సప్లయ్‌ను పెంచాలని భావిస్తోంది. ఈ ప్రక్రియలో భాగంగా టాటా కొత్త ప్లాంట్‌ను నెలకొల్పాలనుకుంటోంది. అయితే, దీనిపై అటు యాపిల్ గానీ, ఇటు టాటా ప్రతినిధి గానీ స్పందించలేదు.

ప్రస్తుతం హొసూరులో ఐఫోన్ మెటల్ కేసింగ్‌ల తయారీ ప్లాంట్ సైతం టాటాల చేతిలోనే ఉంది. ఇక్కడా ఉత్పత్తిని పెంచేందుకు నియామకాలు చేపడుతోంది. కేవలం యాపిల్ ఫోన్ల అసెంబ్లింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా యాపిల్ ఉత్పత్తులతో కూడిన 100 రిటైల్ స్టోర్లు ఏర్పాటు చేయాలని కూడా టాటా గ్రూప్ చూస్తోంది. తన వంతుగా యాపిల్ ఇప్పటికే దేశంలో రెండు అతిపెద్ద రిటైల్ స్టోర్లు ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరో మూడింటిని నెలకొల్పాలని చూస్తోంది.

# ఆర్‌బీఐ ఖాతాలో మరో బ్యాంక్.. లైసెన్స్ క్యాన్సిల్ చేస్తూ ఉత్తర్వు

ఉత్తరప్రదేశ్‌లోని సీతాపూర్‌లోని అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ లైసెన్స్‌ను ఆర్‌బీఐ క్యాన్సిల్ చేసింది. ఈ బ్యాంకుకు సరైన ఆదాయం లేకపోవడమే కాకుండా.. ఆదాయ మార్గాలు వచ్చే అవకాశాలు కూడా బాగా క్షీణించడంతో RBI ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బ్యాంక్ లైసెన్స్ రద్దు చేయడంతో లావాదేవీలన్నీ కూడా వెంటనే నిలిపివేయాలని రిజర్వ్ బ్యాంక్ ఆదేశించింది. అయితే కస్టమర్లు ఆందోళన చెందకుండా ఉండటానికి ప్రతి డిపాజిటర్ డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ నుంచి రూ.5 లక్షల బీమా క్లెయిమ్ స్వీకరించడానికి అర్హులని వెల్లడించింది.

# గోధుమ ధరల కట్టడికి ప్రభుత్వం చర్యలు.. నిల్వల పరిమితి మరింత కుదింపు

దిల్లీ: ఆహార ద్రవ్యోల్బణ కట్టడి కోసం కేంద్ర ప్రభుత్వం పటిష్ఠ చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించిన సర్కార్.. తాజాగా గోధుమ నిల్వల పై ఆంక్షలను కఠినతరం చేసింది. టోకు, రిటైల్, బిగ్ చైన్ రిటైల్ వ్యాపారుల వద్ద ఉండాల్సిన నిల్వల పరిమితిని మరింత కుదిస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు వెంటనే అమల్లోకి వస్తాయని ఆహార శాఖ కార్యదర్శి సంజీవ్ చోప్రా వెల్లడించారు.

గోధుమల నిల్వలపై ఉన్న పరిమితిని టోకు వ్యాపారులకు 2,000 టన్నుల నుంచి 1,000 టన్నులకు కుదిస్తున్నట్లు చోప్రా తెలిపారు. అదే సమయంలో రిటైలర్లకు ఈ మొత్తాన్ని పది టన్నుల నుంచి ఐదు టన్నులకు కుదించారు. అలాగే బిగ్ చైన్ రిటైలర్లకు ఒక్కో డిపోపై ఐదు టన్నుల చొప్పున వారి అన్ని డిపోల్లో 1,000 టన్నుల పరిమితిని నిర్దేశించారు. మరోవైపు గోధుమలను ప్రాసెసింగ్ చేసేవారు నెలవారీ సంస్థాగత సామర్థ్యంలో 70 శాతం చొప్పున.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మిగిలిన నెలలకు సరిపడా ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు.

కృత్రిమ కొరతను సృష్టించి అక్రమంగా ధరలను పెంచేందుకు చేస్తున్న యత్నాలను అరికట్టడం కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చోప్రా తెలిపారు. ప్రస్తుతం ఉన్న నిల్వలను తాజా పరిమితుల మేరకు సర్దుబాటు చేసుకోవడానికి 30 రోజుల గడువు ఇచ్చారు. గోధుమలను నిల్వ చేసుకునే అవసరం ఉన్న సంస్థలన్నీ ప్రభుత్వ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం నిల్వల స్థితిని అప్‌డేట్ చేయాలని చెప్పారు.



తాజా ప్రభుత్వ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చోప్రా స్పష్టం చేశారు. తొలిసారి గోధుమ నిల్వలపై ఆంక్షలు విధిస్తూ జూన్ 12న ప్రభుత్వం ప్రకటన చేసింది. మార్చి 2024 వరకు వాటిని కొనసాగిస్తామని తెలిపింది.

దేశంలో ఉల్లి ధరలు పెరిగిన నేపథ్యంలో.. 2024 మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతుల పై నిషేధం విధించింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈరోజు నుంచే నిషేధం అమల్లోకి వస్తున్నట్లు తెలిపింది.